## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 81 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 31 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00




## రైతులకు వేదన మిగిల్చిన
# మొంథా తుఫాన్



- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
- నష్టాలను అంచనా వేసి వివరాలను తెలియచేయాలి
- వివరాలు ఎప్పటికప్పుడు మంత్రులకు చేరవేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్ రెడ్డి
- నేడు వరంగల్, హుస్నాబాద్‌లలో సిఎం పర్యటన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 30 :ఇది వరి కోతల కాలం..కానీ అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అధికారుల అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్లు సీఎంకు వివరించారు. దెబ్బతిన్న పంటలు, రహదారులకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.కేంద్ర ప్రభుత్వం నుంచి పొందే వరదసాయం అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తానని సీఎం రేవంత్ తెలిపారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ పర్యటనను వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. తుపాను ప్రభావిత

2లో

## అజరుద్దీన్‌పై
# ఎందుకీ అక్కసు

- బిజెపి తీరుపై మండిపడ్డ కాంగ్రెస్
- దేశానికి కీర్తి తెచ్చిన ఘనత అజ్జాదన్న భట్టి
- బిజెపి విమర్శలను కొట్టి పారేసిన పిసిసి చీఫ్



హైదరాబాద్తె, అక్టోబర్ 30 : మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అంటూ విమర్శించారు. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనార్టీలకు బిజెపి వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.నాడు భారత క్రికెట్ జట్టుకు అజారుద్దీన్ సేవలందించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకోవాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మైనార్టీకి అవకాశమిస్తే అడ్డుతగిలేలా విషం

2లో

## నష్టపోయిన
# రైతులను ఆదుకుంటాం

**- పంట నష్టపోయిన ప్రాంతాల్లో మంత్రి పొన్నం పర్యటన**



(ఆకాంక్ష న్యూస్)

సిద్దిపేట,అక్టోబర్ 30 : సిద్దిపేట జిల్లా కోహెడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం పర్యటించారు. పోరెడ్డిపల్లి గ్రామంలో భారీ వర్షం కారణంగా జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. వరదలతో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. పంట నష్టంతో ఆవేదన చెందుతున్న రైతులతో మాట్లాడారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో ఉందని.. పూర్తిగా జలమయం అయిందని తెలిపారు. రైతాంగం పూర్తిగా నష్టపోయిందన్నారు. వేలాది ఎకరాల్లో ధాన్యం దెబ్బతిన్నదని.. కొట్టుకుపోయిందని అన్నారు. వర్షాలకు రోడ్లు మొత్తం దెబ్బతిన్నాయని చెప్పారు. ఇప్పుడే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

2లో

## జూబ్లీహిల్స్ కోసమే
# అజార్‌కు మంత్రి పదవి

**- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాటు విమర్శలు**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 3 :జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని

2లో

## వరంగల్ ముంపు ప్రాంతాల్లో
# పోలీస్ సేవలు

- హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను పంపించండి
- తక్షణ సహాయక చర్యలకు పడవలను పంపించాలి
- వరదల్లో చిక్కుకున్న వారికి డ్రోన్ల సాయంతో ఆహారం
- సీఎస్, డీజీపీకి ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 30 : వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పోలీసుల సేవలను వినియోగించుకోవాలని, అవసరమైతే హైదరాబాద్ నుంచి హైడ్రా టీమ్‌లను, అవసరమైన సామగ్రిని పంపించాలని సీఎస్, డీజీపీలను సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వరంగల్లో తక్షణ సహాయక చర్యలకు అవసరమైనన్ని పడవలను అక్కడికి పంపించాలని, వివిధ జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని తక్షణమే తరలించాలని సీఎస్, డీజీపీకి ఆదేశించారు. హైదరాబాద్ నుంచి హైడ్రా సిబ్బందిని, హైడ్రా వద్ద ఉన్న వరద సహాయక సామాగ్రిని కూడా అత్యవసరమైన చోట


2లో

# మొథా తుఫాన్‌తో రోడ్లకు దెబ్బ

**- 334 లోకేషన్స్‌లో 230 కి.మీ ధ్వంసం**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి**

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 30 :మొంథా తుఫాను ప్రభావంతోతో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. తాజాగా తుఫాన్ ఎఫెక్ట్‌పై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి మాట్లాడారు. నిన్న అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామన్నారు.. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు, కాజ్‌వేల

2లో

# హరీష్ రావుకు కవిత దంపతుల పరామర్శ

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్,అక్టోబర్ 30 : మాజీ మంత్రి హరీష్‌రావు ఇంటికి కల్వకుంట్ల కవిత వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. భర్తతో కలసి వెళ్లి హరీష్‌రావును పరామర్శించారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సందర్భంలో కవిత అంత్యక్రియలకు హాజరుకాలేదు. దీనితో హరీష్‌రావుతో ఉన్న విభేదాల కారణంగానే రాలేదని అనేక ఊహాగానాలు చెలరేగాయి. అయితే మూడు రోజుల తర్వాత, గురువారం ఉ

2లో

# నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

**- అజారుద్దీన్ కోసం ప్రత్యేకం - రాజ్‌భవన్ దర్బార్ హాలులో ఏర్పాట్లు**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్తె, అక్టోబర్ 30 : తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో కేబినెట్ మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ ఒక్కరే ప్రమాణ

2లో

# మున్నేరు వాగు ఉధృతితో మరోమారు ఆందోళన

**- ఖమ్మం-బొమ్మకల్ రహదారిపై భారీగా వరద**



ఖమ్మం, అక్టోబర్ 30 : మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీవర్షాలకు ఖమ్మంలోని 'మున్నేరు' వారు మరోమారు ఉధృతంగా సాగుతోంది. అంతకంతకూ నీటిమట్టం పెరగడంతో మరోమారు భయాందోళనలు మొదలయ్యాయి. వాగు పరివాహకంలోని కాలనీలను వరద చుట్టుముట్టింది. మోతీనగర్, బొక్కలగడ్డ కాలనీల్లోకి వరద చేరింది.

2లో

# మా రెండేళ్ల పాలన గురించి కాదు

**- పదేళ్లలో మీరేం చేశారో చెప్పండి**

**- కెటిఆర్ విమర్శలకు మంత్రి వివేక సవాల్**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 30 : రెండేళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో కేటీఆర్ చెప్పాలని మంత్రి వివేక్

2లో

# తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

**- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అసహనం**

(ఆకాంక్ష న్యూస్)



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 30 : తాను పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఖండించారు. రాజకీయంగా తాను ఏదైనా నిర్ణయం తీసుకోవాలను కున్నప్పుడు ఆయనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను అంటూ క్లారిటీ ఇచ్చారు. పార్టీ మార్పు అంటూ తప్పుడు

2లో

# జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసే చర్య

**- మంత్రివర్గ విస్తరణను వెంటనే ఆపాలి**
**- అజారుద్దీన్‌కు పదవి కేవలం మైనార్టీలను దువ్వడమే**
**- ఎన్నికల అధికారికి బిజెపి నేతల ఫిర్యాదు**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 30 : జూబ్లీహిల్స్ ఓటర్లను ప్రభావితం చేసేలా చేస్తున్న మంత్రివర్గ విస్తరణను ఆపాలని బిజెపి ఎన్నికల సంఘాన్ని కోరింది. ఇది కేవలం ఓ వర్గం వారిని మచ్చిక చేసుకునే చర్య తప్ప మరోటి కాదని పేర్కొంది. ఓ వర్గం ఓట్ల కోసమే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ చేపట్టారని విమర్శించారు. అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్‌లో పోటీ చేశారని భాజపా నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణను ఆపాలని సీఈవోను కోరారు. తెలంగాణ భాజపా నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డిని కలిశారు. మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని అందులో పేర్కొన్నారు. మంత్రివర్గంలోకి అజారుద్దీన్‌ను తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల నిర్ణయించారు. ఈ నెల 31న విస్తరణకు అవకాశం ఉందని, అజారుద్దీన్‌కు ఏఐసీసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. కొందరు మంత్రుల శాఖల్లో మార్పులు జరగవచ్చని కూడా తెలుస్తోంది. ఈక్రమంలో సీఈవోను భాజపా నేతలు కలిసి ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయ న్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని అంటూ పాయల్ శంకర్ అన్నారు. ఒకవేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలి అనుకుంటే ఎన్నిక తర్వాత ఇవ్వాలి. కానీ ఉన్నఫళంగా మంత్రివర్గ విస్తరణ చేయడం, అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈ అంశాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు.

మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల లబ్ది కోసం ఒక వర్గం ఓట్లు కోసం అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారు. ఆ వర్గంపై ప్రేమ ఉంటే గతంలో ఎందుకు ఇవ్వలేదు. మంత్రి పదవి ఆశ చూపి ఆ వర్గాన్ని మోసం చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. కోడ్ ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాలంటూ కోరాం. సినీ కార్మికులను ప్రభావితం చేసేలా ప్రకటనలు చేయడంకోడ్ ఉల్లంఘనే అవుతుందన్నారు.

## తన పిల్లలు చిత్రసీమలోకి వస్తారనుకోలేదు

**- తుక్కమ్ ప్రారంభోత్సవంలో మోహన్ లాల్**

(ఆకాంక్ష న్యూస్)

కొచ్చి,అక్టోబర్ 30 : తన పిల్లలు సినిమాల్లోకి వస్తారని తానెప్పుడూ అనుకోలేదని ప్రముఖ నటుడు,దాదాసాహెబ్ ఫాల్కె అవార్డు గ్రహీత మోహన్‌లాల్ అన్నారు. కెరీర్ విషయంలో వారికి స్వేచ్ఛ ఇచ్చానని తెలిపారు. 'తుడక్కమ్' ప్రారంభోత్సవ వేడుకలో మాట్లాడారు. తానూ ఊహించని రీతిలోనే ఇండస్ట్రీలోకి వచ్చానంటూ నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. తన కూతురు విస్మయ నటిస్తున్న తొలి సినిమానే 'తుడక్కమ్'. '2018' మూవీ ఫేమ్ జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. వేడుకనుద్దేశించి మోహన్‌లాల్ మాట్లాడుతూ.. 'సినిమాల్లో నటించాలని నేను కోరుకోలేదు. నేను నటుడిని కావడం విధి. గత 48 ఏళ్లుగా ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. వారి వల్లే నేనీ స్థాయిలో ఉన్నా. నా పిల్లల విషయానికొస్తే వారికంటూ కొన్ని లక్ష్యాలున్నాయి. వారి అభిప్రాయాలను గౌరవించేవాడిని. సినిమాల్లో నటించడం అనుకున్నంత సులువు కాదు. కానీ, విస్మయ నటిని కావాలని నిశ్చయించుకోవడంతో ఆమెకు కావాల్సిన సపోర్ట్ ఇచ్చాం. మంచి కథతో సినిమా రంగంలోకి వస్తోంది' అని పేర్కొన్నారు. తమ కుటుంబానికి ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమని మోహన్‌లాల్ సతీమణి సుచిత్ర అభిప్రాయపడ్డారు. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోవడం, తనయుడు ప్రణవ్ కొత్త సినిమా విడుదల కాబోతుండటం (ఈ నెల 31న రిలీజ్ కానున్న డియాస్ ఇరాయ్ ), తనయ నటిగా ప్రయాణం మొదలుపెట్టడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## జనగామ జిల్లాలో విషాద ఘటన

మొదటిపేజీ తరువాయి

శ్రావ్య ఇద్దరు కలిసి బైక్ వస్తున్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ నుంచి జఫర్‌ఘడ్ వెళ్లే ప్రధాన రహదారిపై తిమ్మంపేట గొల్ల మత్తడి వద్ద రోడ్డుపై వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. వరదను లెక్క చేయకుండా దాటే ప్రయత్నం చేయగా బైక్‌తో సహా ఇద్దరు కొట్టుకుపోయారు. శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకొని సురక్షితంగా బయటపడ్డాడు. యువతి మాత్రం గల్లంతయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు గొల్ల మత్తడి వద్దకు చేరుకుని 30 మంది ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో గాలిస్తున్నారు. కాగా, యువతి తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తూ అమ్మాయిని ప్రైవేట్ హాస్టల్లో ఉంచి చదివిస్తున్నారు. హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శ్రావ్య చదువుతున్నట్లు సమాచారం. బోళ్ల మత్తడి వద్ద డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఆర్డీవో వెంకన్న, ఏసీపీ నరసయ్య సమీక్షిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తన రాజకీయ జీవితంపై బురదజల్లే యత్నం

మొదటిపేజీ తరువాయి

ప్రచారాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగ పూజను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం, రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..' చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపుదిద్ద బోతున్నాం. చౌటుప్పల్ చెరువుకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరద నీటిని డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పిందని తెలిపారు. పార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు, బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు. నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తాను. నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తను, ఎమ్మెల్యేను.. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను. క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా కార్యకర్తగా అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కూడా దానికి కట్టుబడి ఉంటా. నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదు. నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దు అంటూ కామెంట్స్ చేశారు.

## మా రెండేళ్ల పాలన గురించి కాదు

మొదటిపేజీ తరువాయి

అన్నారు. బీఆర్ఎస్ రాజకీయ కుట్రతో కాంగ్రెస్ ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పరిధిలోని షేక్ పేట్ డివిజన్ లో ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పేదల పక్షాన నిలబడే వ్యక్తిని కాబట్టే అధిష్టానం తనను ఇంచార్జిగా నియమించిందని అన్నారు. షేక్ పేట్ డివిజన్ అభివృద్ధి చెందలేదంటే పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ప్రశ్నించాలని అన్నారు మంత్రి వివేక్. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని కేసీఆర్ మోసం చేశారని... పదేళ్లలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో చెప్పాలని అన్నారు. షేక్ పేట్ డివిజన్ లో చాలా సమస్యలు ఉన్నాయని.. పదేళ్లలో బీఆర్ఎస్ పట్టించుకోలేదని మండిపడ్డారు.ముస్లిం మైనారిటీ నుండి గతంలో మహమూద్ అలీ మంత్రిగా పని చేసారని.. ఆయన ముస్లిం సమాజానికి ఏం చేయలేదని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అజారుద్దీన్ ని మంత్రి చేస్తోందని.. ఎమ్మెల్సీగా ముస్లిం మైనారిటీ వ్యక్తికి అవకాశం ఇస్తే బీఆర్ఎస్ అడ్డుకున్నారని అన్నారు మంత్రి వివేక్. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని.. బీఆర్ఎస్ కు ఓటేస్తే.. బీజేపీకి వేసినట్లేనని అన్నారు. ఇంకా మూడేళ్ళ పాటు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. కాంగ్రెస్ వల్లే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని బీఆర్ఎస్ గతంలో హామీ ఇచ్చి మోసం చేసిందని అన్నారు మంత్రి వివేక్. 28 రాష్ట్రాల్లో దొడ్డు బియ్యం ఇస్తున్నారని.. సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు మంత్రి వివేక్.

## మున్నేరు వాగు ఉధృతితో మరోమారు ఆందోళన

మొదటిపేజీ తరువాయి

మోతీనగర్‌లోని 35, బొక్కలగడ్డలో 57 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మున్నేరుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం నీటిమట్టం 24.7 అడుగులకు చేరింది. ఎగువన భారీ వర్షాలతో వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. మున్నేరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరద నీరు ఖమ్మం–బోనకల్ ప్రధాన రహదారిపై చేరింది. ఖమ్మం నగరం సమీపంలోని దంసలాపురం వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై మూడు అడుగుల మేర వచ్చింది. దీంతో పోలీసులు ఆ మార్గంలో రాకపోకలను నిలిపివేశారు. వాహనాలు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలో లో లెవెల్ వంతెనపై వరద ప్రవహిస్తోంది. పాలేరు జలాశయానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఖమ్మంలోని రాపర్తి నగర్ బీసీ కాలనీ వద్ద డంపింగ్ యార్డుకు వెళ్లే రహదారి కొట్టుకుపోయింది. టీఎన్జీవోస్ కాలనీని నలువైపులా వరద నీరు ముంచెత్తడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతంలోని ఏదులాపురం పరిధిలో కేబీఆర్ నగర్, ప్రియదర్శిని కళాశాల ప్రాంతంలో ఉన్న ఇళ్ల చుట్టూ వరద నీరు చేరింది.

## పిల్లల ప్రాణాలతో చెలగామొద్దు: సజ్జన్నార్

మొదటిపేజీ తరువాయి

నేర్పించడంలో ఎందుకు ఉండడం లేదన్నారు. ఇలా ప్రమాదకర ప్రయాణం చేస్తూ చిన్నారుల ప్రాణాలతో చలగాటమాడొద్దని సూచించారు. ప్రజలంతా ఆలోచించాలని, ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని ఈ సందర్భంగా సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## నేడు తెలంగాణ కేబినేట్ విస్తరణ

మొదటిపేజీ తరువాయి

స్వీకారం చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణస్వీకారోత్సవం జరిగే రాజ్‌భవన్ దర్బార్ హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి సీటింగ్ తదితర ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత మరో ముగ్గురికి మంత్రులుగా అవకాశం ఇవ్వడంతో కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. ఇక మిగిలిన మూడు మంత్రి పదువులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. ఈ మూడు మంత్రి పదవుల్లో మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ భావించింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరును అధిష్టానం ఖరారు చేసింది. అజారుద్దీన్‌కు హోం, మైనారిటీ శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక మంత్రివర్గంలో మరో రెండు ఖాళీలకు అధిష్టానం ఎప్పుడు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందో చూడాలి మరి. కాగా.. మైనారిటీని మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఎప్పటి నుంచో ఆలోచన ఉందని.. అందులో భాగంగానే అజారుద్దీన్ కేబినెట్‌లోకి తీసుకుంటున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ చెప్పిన విషయం తెలిసిందే. అయితే తనకు హామీ ఇచ్చి పక్కన పెట్టారని రాజగోపాల్ రెడ్డి పదేపదే విమర్శలు చేస్తున్నా ఆయనకు మాత్రం అవకాశం దక్కకపోవడం గమనార్హం.

## హరీష్ రావుకు కవిత దంపతుల పరామర్శ

మొదటిపేజీ తరువాయి

దయం కవిత హరీష్‌రావు నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను కలుసుకున్నారు. సత్యనారాయణరావు మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు. కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. అయితే.. గతంలో మాజీ మంత్రి హరీష్‌రావుపై సంచలన ఆరోపణలు చేశారు కవిత. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో హరీష్‌రావుపై మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై హరీష్‌రావు ప్రత్యక్షంగా స్పందించలేదు. తాను ఉద్యమం నుంచి ఉన్నారని, తన ప్రస్థానం తెరిచిన పుస్తకమంటూ పరోక్షంగా స్పందించారు. కవిత హరీష్‌రావుపై చేసిన ఆరోపణల అనంతరం ఆమె ఆయన ఇంటికి వెళ్లడం ఇదే తొలిసారి. ఈ తాజా తరుణం అటు బీఆర్ఎస్ ఇటు జాగృతి శ్రేణుల్లో ఆసక్తి రేకెత్తించింది.

## మొథా తుఫాన్‌తో రోడ్లకు దెబ్బ

మొదటిపేజీ తరువాయి

తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. వరి ధాన్యం సుమారు 2లక్షల మెట్రిక్ టన్నులు ఐకేపీ సెంటర్లో ఉంది. మన ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. తడిసిన ధాన్యాన్ని కూడా కొని వెంటనే మిల్లులకు తరలించేలా ముఖ్యమంత్రి, సివిల్ సప్లై మినిస్టర్ చొరవ చూపాలి. సేకరించిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేలా.. మిల్లర్లు వెంటనే ఆ ధాన్యాన్ని తీసుకునేలా చూడండి.. పత్తి తేమ శాతానికి సంబంధించి ఇప్పటికే సీసీఐ ఛైర్మన్ లలిత్ కుమార్ గుప్తాను ముంబై వెళ్లి మరి కలిసి రైతుల పక్షాన ప్రత్యేక విజ్ఞప్తి చేశాను.. తేమ శాతంలో సడలింపులు ఇచ్చి తెలంగాణ పత్తి రైతులను ఆదుకోవాలని కోరాను. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి రిక్వెస్ట్ చేస్తున్నాం.' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

మొదటిపేజీ తరువాయి



నిర్వహించారని.. హుస్నాబాద్‌లో పర్యటించాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని ఆదుకోవాలని.. ఇక్కడ పర్యటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకొని బాధ్యతగా రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు అధికారులు ప్రజల మధ్యే ఉండి నష్టపోయిన పంటలను అంచనా వేయాలని, భారీ వరదలకు జరిగిన నష్టాన్ని మొత్తం రికార్డ్ చేయాలని అధికారులను ఆదేశించామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

## జూబ్లీహిల్స్ కోసమే అజార్‌కు మంత్రి పదవి

మొదటిపేజీ తరువాయి

చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

## అజారుద్దీన్‌పై ఎందుకీ అక్కసు

మొదటిపేజీ తరువాయి

వెళ్లగక్కుతున్నారు. ఈసీ వద్ద ఆపాలని భాజపా నేతలు ప్రయత్నిస్తున్నారు. గొప్ప క్రీడాకారుడికి మంత్రివర్గంలో అవకాశం వస్తుంటే అనైతికంగా అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. మైనార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో కేబినెట్‌లో అవకాశం ఆలస్యమైంది. అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా మైనార్టీలకు సంక్షేమానికి పాటుపడుతున్నాం. భాజపా ద్వంద్వ వైఖరిని ప్రజలు తెలుసుకోవాలి. ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో ఉపఎన్నిక వేళ భాజపా అభ్యర్థిని మంత్రిగా చేశారు. భాజపాకు రాజస్థాన్‌లో ఒక నీతి.. తెలంగాణలో మరో నీతి ఉంటుందా అని పిసిసి చీఫ్ ప్రశ్నించారు. అజారుద్దీన్‌ను కేబినేట్‌లోకి తీసుకుంటే బిజెపికి వచ్చిన నొప్పి ఏంటని మంత్రి పొన్నం అన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌లవి ద్వంద్వ నీతి అని ఎద్దేవాచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్, మర్రి శశిధర్ రెడ్డితో పలువురు బీజేపీ ప్రతినిధులు ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కోడ్ ఉల్లంఘించారని ఆరోపించారు. ఇలా మంత్రి పదవి ఇవ్వడం వల్ల ఒక వర్గం ఓట్లు ప్రభావితం అవుతాయన్నారు ఎమ్మెల్యే పాయల్ శంకర్. 'మంత్రివర్గ విస్తరణపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం, చర్యలు తీసుకోవాలని కోరాం. ఒక వర్గానికి మంత్రి పదవి ఇచ్చి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారు అంటూ ఫైర్ అయ్యారు పాయల్ శంకర్.

## వరంగల్ ముంపు ప్రాంతాల్లో పోలీస్ సేవలు

మొదటిపేజీ తరువాయి

వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్లో వరద ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ఎక్కడైనా వరదలో ఇండ్ల కప్పులు, బంగ్లాలపై చిక్కుకున్న కుటుంబాలకు డ్రోన్ల ద్వారా తాగునీటితో పాటు, ఫుడ్ పాకెట్లు సరఫరా చేయాలని సూచించారు. వరంగల్లో వరద బాధితులకు అందించే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, 24 గంటలు పరిస్థితిని పర్యవేక్షించేందుకు వీలుగా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. మొంథా తుపాను వరంగల్ జిల్లాను ముంచెత్తింది. భారీ వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. ఈ క్రమంలో జిల్లాలో వరదలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని అన్నారు. వరంగల్ జిల్లాకు వెళ్లనున్న సీఎం... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. నేడు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు. కాగా.. వరంగల్ నగరాన్ని మొంథా తుపాను అతలాకుతలం చేసింది. భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. వరంగల్ నగరంలోని 30 ముంపు కాలనీలతో పాటు హనుమకొండలోని 15 ముంపు కాలనీవాసులను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు డిజాస్టర్ సిబ్బంది తరలించింది. హనుమకొండలో మూడు పునరావాస కేంద్రాలు, వరంగల్లో 9 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 1200 మందిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించారు. గ్రేటర్ పరిధిలో ఏడు ప్రత్యేక బృందాలను వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ ఏర్పాటు చేసింది. ఏడు బృందాల ద్వారా సహాయ చర్యలను సిబ్బంది చేపట్టింది. మరోవైపు భారీ వర్షం నేపథ్యంలో పాఠశాలలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు.

## రైతులకు వేదన మిగిల్చిన తుఫాన్

మొదటిపేజీ తరువాయి

జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. దానికి అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. 16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని తెలిపారు. దీనిపై ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. రోడ్లపై బ్రిడ్జిలు, లోలెవల్ కాజ్‌వేల వద్ద వరద నీరు నిలిచినా, రోడ్లు దెబ్బతిన్నా.. ట్రాఫిక్‌ను డైవర్ట్ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ సూచించారు. అవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వరంగల్‌లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. 24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు, కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అలాగే.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సంబంధింత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలియజేయాలని పేర్కొన్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాజెక్టుల ఇన్ ఎలో, అవుట్ ఎలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వివరించారు. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అధికారులు బాధితులను ఆదుకునే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా ఓదెలలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం

## - సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని గుర్తుచేస్తూ ఐక్యతకు పిలుపునిచ్చిన ఎస్సై దీకొండ రమేష్




ఓదెల, అక్టోబర్ 30 (ఆకాంక్ష): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, దేశ ఐక్యత – సమగ్రతకు ప్రతీకగా నిలిచిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం ఓదెల మండలంలో రాబోయే శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోత్కపల్లి పోలీసు విభాగం ఆధ్వర్యంలో చేపట్టబోయే ఈ కార్యక్రమం వివరాలను ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.రాష్ట్రీయ ఏక్తా దివస్ – 2025 వేడుకల భాగంగా నిర్వహించబడుతున్న ఈ "రన్ ఫర్ యూనిటీ" ఉదయం 6:00 గంటలకు ఓదెల జగదాంబ సెంటర్ వద్ద ప్రారంభమై, ఒర్రెగడ్డ వరకు సుమారు 2 కిలోమీటర్ల దూరం పరుగు కొనసాగనుంది. దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని ఎస్సై రమేష్ పిలుపునిచ్చారు.దేశ నిర్మాణంలో ఐక్యత అత్యవసరమని, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహానేతలు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా ప్రతి పౌరుడు దేశ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు. ఈరన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఐక్యతా భావనను మరింత బలపరచాలని, దేశప్రేమను నింపే స్ఫూర్తిదాయక సందర్భంగా మలచాలని ఎస్సై దీకొండ రమేష్ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఏసీబీ వలలో ట్రాన్స్ కో డీఈ

## - సంగారెడ్డి ఏసీబీ అధికారుల దాడిలో రేడ్హ్యాండెడ్‌గా పట్టుబడ్డ అధికారి



మెదక్. అక్టోబర్ 30(ఆకాంక్ష) : మెదక్ జిల్లా ట్రాన్స్ కో కార్యాలయంలో భారీ లంచం వ్యవహారం వెలుగు చూసింది. సంగారెడ్డి ఏసీబీ అధికారులు గురు వారం ఉదయం నిర్వహించిన అకస్మిక దాడిలో ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ మహమ్మద్ షరీఫ్ ఖాన్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.పాపన్నపేట మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కొత్త పౌల్ట్రీ ఫారమ్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. ఆ పౌల్ట్రీ ఫారమ్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి డీఈ షరీఫ్ ఖాన్ రూ.40 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా, వారి సూచనల మేరకు ట్రాప్ ఏర్పాటు చేశారు.ఒప్పందం ప్రకారం మొత్తం రూ.30 వేలకే లావాదేవీ కుదిరినట్లు సమాచారం. అందులో భాగంగా ఇప్పటికే రూ.9 వేల చెల్లించగా, మిగిలిన రూ.21 వేల రూపాయలను ఈరోజు ఉదయం ట్రాన్స్ కో కార్యాలయంలో అందజేస్తుండగా, ఏసీబీ బృందం ముందస్తు సమాచారంతో అక్కడికి చేరుకుని డీఈ షరీఫ్ ఖాన్‌ను రేడ్హ్యాండెడ్‌గా పట్టుకుంది.అధికారులు డీఈ వద్ద నుండి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించారు. అవి పాజిటివ్‌గా తేలడంతో లంచం స్వీకరణ నిర్ధారితమైంది. అనంతరం డీఈని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు.ఈ ఘటనతో ట్రాన్స్ కో సిబ్బందిలో కలకలం రేగింది. ఏసీబీ అధికారులు మెదక్ ట్రాన్స్కో కార్యాలయంలోని ఇతర అధికారుల పాత్రపైనా దర్యాప్తు జరపనున్నట్లు తెలుస్తోంది.ప్రజల సేవకులుగా ఉండాల్సిన అధికారులు లంచాల కోసం చేతులు చాచడం బాధాకరమని స్థానికులు తీవ్రంగా స్పందిస్తున్నారు. "ఇలాంటి అవినీతి అధికారులను కఠినంగా శిక్షించాలి" అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. సంగారెడ్డి ఏసీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో ఏసీబీ బృందం చురుకుగా వ్యవహరించింది. ప్రస్తుతం డీఈ షరీఫ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని మెదక్ ఏసీబీ కార్యాలయానికి తరలించినట్లు సమాచారం.

# తడిసిన, మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్



పెద్దపల్లిటౌన్ అక్టోబర్ 30 (ఆకాంక్ష): అకాల వర్షాల కారణంగా తడిసిన, మొలకలు వచ్చిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు.సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఆయన రైతుల పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించారు. ఈ సందర్భంగా మాట్లాడిన దాసరి మనోహర్ రెడ్డి గత పది రోజులుగా రైతులు తమ పండించిన పంటను మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు చర్యల్లో నిర్లక్ష్యం వహించడంతో, అకాల వర్షాల వలన ధాన్యం పూర్తిగా తడిసి, చాలా భాగం మొలకలు వచ్చిన పరిస్థితి నెలకొంది. రైతుల బాధాకర పరిస్థితి హృదయ విదారకంగా ఉందని పేర్కొన్నారు. రైతుల శ్రమ వృథా కాకుండా ఉండేందుకు ప్రభుత్వం తక్షణమే తడిసిన మరియు మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా ఎటువంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ధాన్యం రంగు మారినా, తేమ శాతం ఎక్కువగా ఉన్నా సరే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గత యాసంగి కాలంలో రైతులకు హామీ ఇచ్చిన రూ.500 బోనస్ ఇప్పటికీ బకాయిగా ఉంది. దానిని వెంటనే చెల్లించాలి. వర్షాల వల్ల పత్తి, వరి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ఈ పంటలను కూడా ప్రభుత్వం షరతులు పెట్టకుండా కొనుగోలు చేయాలని తెలిపారు.ముఖ్యంగా పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ప్రస్తుతం ఆకు జాడిచ్చి ఎర్రబడిపోయిన పత్తి చేన్లలో ఎకరాకు రెండు క్వింటాలు కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతు బిడ్డగా పేరుగాంచిన ముఖ్యమంత్రి ఈ సమస్యపై వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కనీసం చేతికి వచ్చిన పంటను తేమ శాతం ఎక్కువగా ఉందని తిరస్కరించకుండా వెంటనే కొనుగోలు చేయాలి. రైతుల కష్టాన్ని గౌరవించి వారికి న్యాయం చేయాలి. లేదంటే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు కూడా దిగే పరిస్థితి వస్తుందని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, బోయిని రాజమల్లు, సూర శ్యామ్, తిప్పరపు దయాకర్, క్యాదసి చంద్రమౌళి, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, గొడుగుల సతీష్, శీలం శంకర్, కొయ్యడ అరుణ్, శ్రవణ్, రాజు, సంపత్, పసెడ్ల సంపత్, కర్రే కుమార్, గరిగంటి కుమార్, సర్వర్, గొట్టం మహేష్, కాంపెల్లి రాజు, సరేష్, అసంపెల్లి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టులో వరద నీటి విడుదల పెంపు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సింగూర్, అక్టోబర్ 30 (ఆకాంక్ష): సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన విస్తార వర్షాల కారణంగా ప్రాజెక్టు జలాశయంలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. అధికారుల ప్రకటన ప్రకారం, గురువారం ఉదయం 11:25 గంటల సమయానికి ప్రాజెక్టు వద్దకి సుమారు 20,000 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో, ప్రాజెక్టు గేట్ల ద్వారా నీటి విడుదలను 20,000 క్యూసెక్కులకు పెంచినట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో, ప్రాజెక్టు దిగువ ప్రాంతాల ప్రజలు, రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు మంజీరా నది తీరప్రాంతాల్లోకి వెళ్లరాదని, పశువులు, గొర్రెలను నీటిమట్టం పెరుగుతున్న ప్రాంతాలకు దూరంగా తరలించాలనీ హెచ్చరిక జారీ చేశారు.ప్రాజెక్టు ప్రాంతంలో నీటి మట్టం వేగంగా పెరుగుతుండగా, సంబంధిత శాఖలు నిత్యం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. వరద ఉద్ధృతి కొనసాగే అవకాశమున్నందున రాత్రి వేళల్లో ఎవరూ నది ప్రాంతాల వైపు వెళ్లవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు. స్థానిక రెవెన్యూ, పోలీసులు, సింగూర్ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో తగిన జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు. గ్రామ ప్రజలు అధికారుల సూచనలను పాటించాలంటూ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.

# అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కల్లెపల్లె ఆశోక్



పెద్దపల్లి.అక్టోబర్30(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కల్లెపల్లె ఆశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు భారీగా నీటమునిగిపోవడంతో వేల ఎకరాల్లో పంట పొలాలు నష్టపోయిన పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతుల పట్ల సహానుభూతి చూపించి, వెంటనే పంట నష్టపరిహారం చెల్లించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులు ఎవరు కూడా ఇబ్బందులు పడకూడదని, వారికి తక్షణం సాయం అందించాలని ఆశోక్ ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా, ఐకెపి సెంటర్లలో రైతులు తెచ్చిన వరిధాన్యం వర్షాల వల్ల తడిసి ముద్దయిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఎలాంటి కఠిన నిబంధనలు లేకుండా రైతుల వరిధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకొని, పంట నష్టానికి గల కారణాలను అధికార యంత్రాంగం సమగ్రంగా అంచనా వేసి తగిన పరిహారం ఇవ్వాలని, రైతుల భవిష్యత్తును కాపాడే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని కల్లెపల్లె ఆశోక్ హితవు పలికారు.అకాల వర్షాల దెబ్బతో రైతులు నష్టపోకుండా సీపీఎం పార్టీ పక్షాన అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు.



# మంథనిలో కొత్త ఎంపీడీవోగా శ్రీజారెడ్డి బాధ్యతల స్వీకారం

## - మండల అభివృద్ధికి కృషి చేస్తానని సంకల్పం

మంథని, అక్టోబర్ 30 (ఆకాంక్ష): మంథని మండలానికి కొత్త ఎంపీడీవోగా కంకణాల శ్రీజారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన గ్రూప్%–%1 ఫలితాల్లో ఎంపికైన ఆమెను ప్రభుత్వం మంథని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా నియమించింది. ఈ సందర్భంగా మంథని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్దేశించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామానికి చేరువ చేస్తాను. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజల సహకారంతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తానని సంకల్పబద్ధంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ అధికారులు, పంచాయతీ రాజ్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు. సిబ్బంది ఆమెకు పూలమాలలతో, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అంతకు ముందు బాధ్యతలు స్వీకరించిన తర్వాత శ్రీజారెడ్డి కార్యాలయాన్ని సందర్శించి, విభాగాల వారీగా పనితీరు వివరాలు తెలుసుకున్నారు. మండల ప్రజా ప్రతినిధులు కూడా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




# పది సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోని పెద్దపల్లి విజ్జన్న కృషితో సుందరంగా మారుతోంది

## - పట్టణ అభివృద్ధికి రూ. 62.23 కోట్లు మంజూరు హర్షణీయమైనది

పెద్దపల్లిటౌన్. అక్టోబర్ 30(ఆకాంక్ష) : పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 732 ద్వారా రూ.62 కోట్ల23 లక్షలు మంజూరు చేపించినందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ..పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం ద్వారా పెద్దపల్లి పట్టణం మరింత సుందరంగా మారుతోందని అన్నారు. గత పది సంవత్సరాలు అభివృద్ధికి నోచుకొని పెద్దపల్లి పట్టణం ఎమ్మెల్యే విజయరమణ రావు అధికారంలోకి వచ్చాక సుందరంగా మారి ఘనంగా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఎమ్మెల్యే విజయరమణ రావు మాటల మనిషి కాదని చేతల మనిషి అని స్పష్టం చేశారు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ అమలు చేస్తున్నట్టు వివరించారు. అడిగిన వెంటనే నిధుల మంజూరుకి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు వాగులో దూకి వ్యక్తి అదృశ్యం

రాజన్న సిరిసిల్ల. అక్టోబర్ 30(ఆకాంక్ష) :తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన చల్లంగుల కృష్ణ (60) తండ్రి భీమయ్య కులం వడ్డెర, అను అతడు కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.గత కొంతకాలంగా సరైన ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ 15 రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేసుకున్నాడు.. గురువారం ఉదయం హాస్పిటల్ కి వెళ్తున్న అని ఇంట్లో చెప్పి వెళ్ళాడని సాయంత్రం 05:40 గంటల సమయంలో తంగళ్ళపల్లి బ్రిడ్జి పైనుండి మానేరు వాగులు దూకడని తన తండ్రి ఆచూకీ లభించడం లేదని కృష్ణ యొక్క కొడుకు అయిన చల్లంగుల లక్ష్మీనారాయణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టుతున్నట్లు ఎస్సై ఉపేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు.

# పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో మొంత తుఫాన్ ప్రభావం

## - రైతు పంటల పరిశీలనలో వ్యవసాయ అధికారి భాస్కర్ సూచనలు





ఓదెల, అక్టోబర్ 30 (ఆకాంక్ష):మొంత తుఫాన్ ప్రభావంతో బుధవారం మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు అనేక ప్రాంతాల్లో వరి, పత్తి పంటలు దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఓదెల మండల వ్యవసాయ అధికారి భాస్కర్ గురువారం పలు గ్రామాల్లో పంటలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు చేశారు.భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పలు పొలాల్లో వరి మడిలో నీరు నిల్వ ఉండగా, కొన్నిచోట్ల పంటలు కిందపడినట్లు ఆయన గుర్తించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ భాస్కర్ రైతులకు పలు సూచనలు చేశారు.వరి పంట విషయంలో పొలాల్లో నీరు నిల్వ ఉ ండకుండా తక్షణమే బయటకు పంపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈదురుగాలుల కారణంగా కిందపడిన వరిని కట్టలుగా కట్టి మడిలో గాలి ఆడే విధంగా ఉంచాలని సూచించారు. కోతకు సిద్ధమైన పంటల్లో తెగుళ్లు రాకుండా ఉండేందుకు కార్బెండిజం శిలీంద్రనాశిని పిచికారి చేయాలని, అదేవిధంగా ప్రాపికోనజోల్ మందు వాడడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లు నివారించడంతో పాటు గింజ రంగు మారకుండా ఉ ంటుందని తెలిపారు. అలాగే కోతకు వచ్చిన పంటపై ఉప్పు ద్రావణం పిచికారి చేయడం వలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయని వివరించారు. కొనుగోలు కేంద్రాలను కూడా భాస్కర్ స్వయంగా సందర్శించి రైతులతో మాట్లాడి, నిల్వ విధానాలు, ధాన్యం ఆరబెట్టే విధానం గురించి అవగాహన కల్పించారు.పత్తి పంట విషయానికి వస్తే పత్తి చేనులో నీరు నిల్వ ఉండకూడదని, వర్షాల సమయంలో పత్తి తీయడం వలన పత్తి నాణ్యత తగ్గి సరైన మద్దతు ధర దక్కదని భాస్కర్ హెచ్చరించారు. మొక్కలు ఎండలో బాగా ఆరిన తరువాతే పత్తి తీయాలని, అప్పుడు మాత్రమే మంచి నాణ్యత కలిగిన పత్తి లభిస్తుందని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తొందరపడకుండా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి పంట సంరక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రతి రైతు తన పంటకు తగిన మార్గదర్శకాలు తీసుకుంటే నష్టం తగ్గించుకోవచ్చని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో జిల్లా పంచాయతీ అధికారి సమావేశం

## - ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలన్న సూచనలు
## - పారిశుద్య కార్యక్రమం నవంబర్ 3 నుండి 11 వరకు నిర్వహణపై ఆదేశాలు





ఓదెల, అక్టోబర్ 30 (ఆకాంక్ష):పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య బుధవారం ఓదెల మండల పరిధిలోని శానగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ ఇళ్ల ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, ఇంకా ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు వచ్చే వారంలోపు పనులు ప్రారంభించాలన్నారు.అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ అక్టోబర్ 31లోపు హౌస్ టాక్స్ కలెక్షన్ 50 శాతం పూర్తి చేయాలని, నవంబర్ నెలాఖరుకల్లా 100 శాతం సాధించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నవంబర్ 3 నుండి 11 వరకు ప్రత్యేక పారిశుద్య వారోత్సవం నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాలలో ఉన్న మంచినీటి సరఫరా లోపాలు, థర్డ్ వైర్ సమస్యల పరిష్కారంపై కూడా ఆయన సమగ్రంగా చర్చించారు.ఈ సమావేశంలో ఓదెల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. తిరుపతి, ఎంపీడీ షబ్బీర్ పాషా, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.సమావేశంలో పాల్గొన్న అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామన్నారు.

# డిసెంబర్ చివరి వరకు పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, అక్టోబర్-30(ఆకాంక్ష) :పెద్దపల్లి జిల్లాలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులు డిసెంబర్ చివరి వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి పనులను ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం ల నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్‌ను కాపాడుకుందాం...

## - కార్మిక హక్కులను రక్షించుకుందాం..! - యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని టీయూసీఐ జిల్లా నాయకుల డిమాండ్..



గోదావరిఖని,అక్టోబర్ 30 (ఆకాంక్ష): ఎన్నో సంవత్సరాల పోరాటాల ఫలితంగా ఎఫ్‌సీఐ స్థానంలో స్థాపించబడిన రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న పరిస్థితులు కార్మిక వర్గాల్లో ఆందోళనకు దారి తీస్తున్నాయని టీయూసీఐ నాయకులు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. కాపాడుకుందాం, అదే దిశలో కార్మిక హక్కులను రక్షించుకుందాం" అనే నినాదంతో బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్ మాట్లాడుతూ, యాజమాన్యం కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా నియంతృత్వ ధోరణి ప్రదర్శించడం పరిశ్రమలో పారిశ్రామిక శాంతికి విఘాతం కలిగిస్తోందని అన్నారు. గతంలో ఎఫ్‌సీఐ సంస్థలో కుటుంబ వాతావరణం నెలకొని ఉండగా, ప్రస్తుతం ఆ అనుబంధం లేకపోవడం కార్మికుల్లో అసంతృప్తిని పెంచుతోందని ఆయన పేర్కొన్నారు. ఒకప్పుడు నాలుగు వేల మంది ఉద్యోగులతో నడిచిన పరిశ్రమ ప్రస్తుతం కేవలం 850 మంది కాంట్రాక్ట్ కార్మికులు, 500 మంది పర్మనెంట్ సిబ్బందితో నడుస్తున్నదని తెలిపారు. యాజమాన్యం కార్మిక హక్కులను కాంట్రాక్టర్లకు బదలాయిస్తూ బాధ్యత తప్పించుకునే ధోరణి ఆందోళన కలిగిస్తోందని రమేష్ అన్నారు. "చట్టబద్ధంగా కార్మికులకు రావలసిన హక్కులను నిర్లక్ష్యం చేయడం, యాజమాన్యం నిర్లిప్తంగా వ్యవహరించడం సరైంది కాదు" అని ఆయన హెచ్చరించారు. %=ఖీజూ% లో తరచూ ఉత్పత్తి నిలిచిపోవడం, యంత్రాంగం దెబ్బతినడం, మూడు నెలలకు పైగా పరిశ్రమ మూతపడటం వంటి పరిణామాలు సంస్థకు నష్టాలను తెస్తున్నాయని %ఖజ×% నాయకులు పేర్కొన్నారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెలా సంఘాలతో చర్చలు నిర్వహించాలని యాజమాన్యానికి %ఖజ×% నాయకులు విజ్ఞప్తి చేశారు. సమ్మెలు చివరి మార్గమని, కానీ చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని వారు సూచించారు.కార్మిక హక్కుల రక్షణ యాజమాన్య ప్రధాన బాధ్యత. ఆ బాధ్యతను విస్మరించరాదు. కార్మిక సంఘాలతో నిరంతరం చర్చలు జరిపి సంస్థ స్థిరత్వాన్ని కాపాడాలి," అని తోకల రమేష్ స్పష్టం చేశారు.ఇదే సందర్భంగా %ఖజ×% జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, %=ఖీజూ% కార్మిక సంఘం అధ్యక్షుడు ఇనుగాల రాజేశ్వర్ లు కూడా మాట్లాడుతూ, "అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాలి. %=ఖీజూ% మన సొత్తు %-% దాన్ని కాపాడటమే ప్రతి కార్మికుడి బాధ్యత" అని పిలుపునిచ్చారు.

# బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్

## - దేశ ఐక్యతకు ప్రతీకగా ఐకమత్య పరిగెత్తు



బెల్లంపల్లి,అక్టోబర్ 30 (ఆకాంక్ష): సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని బెల్లంపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు 2కె రన్ నిర్వహించనున్నారు. రామగుండం పోలీసు కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం తిలక్ స్టేడియం నుండి ఏఎంసీ గ్రౌండ్ వరకు జరుగనుందని వన్ టౌన్ సీఐ కే. శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐకమత్యానికి ప్రతీక. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రజలందరూ దేశ ఐక్యత కోసం కలిసికట్టుగా పరిగెత్తడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.బెల్లంపల్లి పట్టణ ప్రజలు, యువతీ యువకులు, ఉద్యోగులు అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని దేశ ఐక్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బెల్లంపల్లి పోలీసులు కోరారు.సంఘటన స్థలంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు, వైద్య బృందం, స్వచ్ఛంద సేవకులు పాల్గొననున్నట్లు పోలీసులు వెల్లడించారు. దేశ ఐకమత్యానికి ప్రతీకగా సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమానికి పట్టణ ప్రజల్లో చక్కటి స్పందన కనిపిస్తోంది.

# కోటపల్లి మండలంలో ధాబాలపై పోలీసుల దాడులు

## - మద్యం బాటిళ్ల స్వాధీనం



మంచిర్యాల. అక్టోబర్ 30 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా కోటపల్లి మండల పరిధిలో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసులు బిగుసుకున్న ఉక్కుపాదం. లక్ష్మీపూర్ గ్రామ సరిహద్దులోని జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా నడుస్తున్న ధాబాల్లో మద్యం విక్రయిస్తున్నారని వచ్చిన సమాచారం ఆధారంగా ఎస్ఐ రాజేందర్ నాయకత్వంలో గురువారం ఉదయం ప్రత్యేక దాడులు నిర్వహించారు.దాడుల సమయంలో పోలీసులు పలువురు ధాబాలను తనిఖీ చేసి గణనీయమైన పరిమాణంలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం విక్రయిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయించడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.లక్ష్మీపూర్ సరిహద్దులో రాత్రివేళలకు తరచుగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, దాని కారణంగా యువత మద్యం అలవాటుకు బానిసలవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసుల ఆకస్మిక దాడులతో ధాబా నిర్వాహకులు తాత్కాలికంగా భయాందోళనకు గురయ్యారు.అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు రెగ్యులర్‌గా తనిఖీలు కొనసాగుతాయని, ప్రజలు కూడా సమాచారం అందిస్తే చర్యలు తప్పవని పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో కోటపల్లి మండలంలో కలకలం చెలరేగింది.

# పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చర్యలు

## - గ్రామాల్లో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలి
## - ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి, అక్టోబర్-30(ఆకాంక్ష) :: జిల్లాలోని అనాథ , పాక్షిక అనాథ పిల్లలందరూ తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉన్న అనాథ, పాక్షిక అనాథ పిల్లలను పూర్తి స్థాయిలో గుర్తించాలని అన్నారు. పిల్లల తల్లి తండ్రుల పేరు మీద ఏవైనా ఆస్తులు ఉంటే అన్యాక్రాంతం కాకుండా పిల్లలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథలు, పాక్షిక అనాథలను గుర్తించి వారికి విద్య అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ నుంచి వచ్చే అనాథ, పాక్షిక అనాథ బాలికల జాబితా ను ఆమోదించి కేజిబీవీ లల, గురుకులాలో సీట్లు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.చదువు ముగిసిన అనాథ పిల్లలు ఏం చేస్తున్నారు అనే అంశం ట్రాక్ చేయాలని అన్నారు. అనాథ పిల్లలు ఎవరికైనా ఏ.టీ.సీ. కోర్సులలో ఆసక్తి ఉంటే నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. చైల్డ్ కేర్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు అటెండ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు.పోక్సో కేసులకు సంబంధించి పరిహారం ఫైల్ మన వద్ద పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. బాల సదనం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన తర్వాత స్నాక్స్ అందించడం, ఎంగేజ్ చేయడం వంటి ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అన్నారు. బాలసదనం లో పిల్లలకు మంచి ఆహారం మేన్యూ ప్రకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.బాల సదనంలో పిల్లలు ఎవరు కింద నిద్రపోకుండా బెడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ లో మంజూరు చేసిన బాల సదనం పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని, నిధులు అందుబాటులో ఉన్నందున ఎక్కడ పనులు ఆలస్యం కాకుండా నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా పిల్లలు భిక్షాటన చేస్తూ కనిపించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్, దేవాలయాలు, బస్టాండ్, జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలోరెగ్యులర్ తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో అనాథ ఆశ్రమాలు, వృద్ధాశ్రమాలను అనుమతి లేకుండా నడపడానికి ఆస్కారం లేదని అన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా నడిపే ఆశ్రమాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాల పై అవగాహన కల్పించాలని, అనాథ పిల్లలు, పాక్షిక అనాథ పిల్లల, బాల్య వివాహాలు సమాచారం ప్రజల నుంచి మనకు నేరుగా వచ్చేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ బాల్యవివాహాలు జరగడానికి వీలు లేదని అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి అబార్షన్ కేసు ట్రాక్ చేయాలని అన్నారు. ఆడపిల్ల పుడుతుంది అనే కారణంతో జరిగే అబార్షన్ లను నిలువరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట గద్దెగుట్ట చెరువు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్30(ఆకాంక్ష) : వెంకట్రావుపేటలోని గద్దె గుట్ట చెరువు లీకేజీ కాగా, రోడ్డు నుంచి ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.ఇక్కడ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,ఆర్%డ%బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్%డ%బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## - రామగుండం అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...






గోదావరిఖని. అక్టోబర్ 30(ఆకాంక్ష) : రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నగర కార్పొరేషన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు, ఇతర పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పర్యవేక్షిస్తూ చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్ ,ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల మండలంలో మొంథా తుఫాన్ తాకిడి...

## - పంట నష్టాలతో రైతుల ఆవేదన





ఓదెల,అక్టోబర్ 30 (ఆకాంక్ష): మొంథా తుఫాన్ ప్రభావంతో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో బుధవారం కురిసిన భారీ వర్షాలు రైతుల జీవితాలను అస్తవ్యస్తం చేశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో వందల ఎకరాల్లో పండిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీట మునిగి పోయాయి. అకాల వర్షాల కారణంగా రైతుల శ్రమ వృథా కావడంతో, వ్యవసాయ క్షేత్రాలు మడుగులుగా మారాయి.మండలంలోని పలు గ్రామాల్లో రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. చేతికొచ్చిన కోతపంటలు వర్షం కారణంగా చెడిపోవడం రైతుల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపింది. “అప్పు తెచ్చి వేసిన పంట ఏదో సాంత్వన ఇస్తుందనుకున్నాం, కానీ ఇప్పుడు కన్నీరు తప్ప ఏమీ మిగల్లేదు” అని స్థానిక రైతులు వాపోయారు. ఇందుర్తి, గుంపుల గ్రామాల పరిధిలో మానేరు నది ఒడ్డున ఉన్న పలు వ్యవసాయ బోర్లు కూడా వర్షప్రభావానికి గురయ్యాయి. నది ఉద్ధృతంగా ప్రవహించడం వల్ల బోర్లతోపాటు మోటార్లు, స్టార్టర్లు, పైపులు, వైర్లు నీటిలో కొట్టుకుపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, “మాకు దిక్కు ఎవరు? మేము ఎవరిని ఆశ్రయించాలి?” అని ఆవేదనతో అన్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల నష్టాన్ని అంచనా వేయాలని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలని కోరారు.స్థానిక వ్యవసాయ అధికారులు వర్షపాతం ప్రభావాన్ని సమీక్షిస్తున్నట్లు సమాచారం. అయితే రైతులు ప్రభుత్వంచే త్వరితగతిన సహాయం అందించాలని, పంట నష్టపరిహారం తక్షణం ప్రకటించాలని కోరుతున్నారు. మొంథా తుఫాన్ తాకిడితో ఓదెల మండల రైతుల కలలు నీటిలో కలిసిపోయి, అన్నదాత కన్నీటి తడిలో మరోసారి మునిగిపోయాడు.

# మొంథా తుఫాన్ విజయగాథలు



భీమవరం,(ఆకాంక్ష న్యూస్): ప్రత్యేక అభి నందనలు అందుకున్న రెవెన్యూ, పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య శాఖ అధికా రులు, సిబ్బంది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు మొంథా తుఫాన్ నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు తూచా తప్పకుండా పాటించడంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కృషి ఫలించింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని 18 కిలోమీటర్ల మేర వున్న తీర ప్రాంతంలో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన విస్తృత ఏర్పాట్లు మధ్య రెవిన్యూ, పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య శాఖలు జిల్లాకు మంచి తుఫాన్ విజయాన్ని అందజేశాయి అనడంలో సందేహంలేదు .. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సత్ఫలితాలనిచ్చింది.. తీవ్ర తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తత చర్యల్లో తలములకైన ఆర్డిఓ దాసిరాజుకు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ నుండి ఒక పోన్ కాల్ రావడం వెంటనే వారు స్పందించడం పెద్ద ప్రమాదమే తప్పింది అనడంలో సందేహం లేదు. 28వ తేదీ అర్ధరాత్రి సుమారు 2.30 గంటల సమయంలో నరసాపురం మండలం చిన్నమైన వానిలంక నల్లిక్రిక్ వద్ద రహదారికి గండిపడి ఉధృతంగా ప్రవహిస్తున్నదని, నల్లిక్రిక్ ను అనుకుని పెద్ద ఎత్తున సాగు చేస్తున్న ఆక్వా చెరువుల వద్ద పనిచేస్తున్న 6 మంది పనివారు ప్రమాద స్థాయిలో వరద మధ్యలో చిక్కుకున్నారు కాపాడండి అనేది ఫోన్ కాల్ సారాంశం.. వెంటనే స్పందించిన నరసాపురం ఆర్డీవో ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని తీసుకొని నల్లిక్రిక్ ప్రాంతానికి చేరుకుని చిమ్మ చీకటి, ఎటు చూసినా భారీ నీటి ప్రవాహం వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సుమారు ఒక గంట శ్రమించి 6 మంది ప్రాణాలను కాపాడడం చాలా అభినందనీయం అన్నారు జిల్లా కలెక్టర్. ఈ సందర్భంలో నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కూడా నల్లిక్రిక్ వద్ద ఉన్నారు. తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 24 గంటలు పనిచేసిన ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్సీలు, సిహెచ్సిలలో చికిత్స అందించి పాముకాట్లకు గురైన 9 మంది ప్రాణాలను కాపాడారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు సర్పాలు వేరు వేరు ప్రాంతాల్లో తొమ్మిది మందిని కాటు వేయడం వారికి సకాలంలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది పాము కాటుకు విరుగుడు ఇంజక్షన్ అందజేసి వైద్యం అందించడంతో వారి ప్రాణాలను రక్షించగలిగారు. పంపన జయరాజు (13), ఇ.భరణి కుమారి (31) లకు భీమవరం ఏరియా హాస్పిటల్ లో, కే.చిట్టిబాబు (22) కు కాళ్ల పీహెచ్సీలో, యు.నాగ భాస్కరరావు (48)కు తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో, పి.ప్రవీణ్ కుమార్ (26) కు ఏరియా హాస్పిటల్ పాలకొల్లులో, అందే భాను కుమార్ (16)కు ఏరియా హాస్పిటల్ నరసాపురంలో, జి.అశోక్ (28)కు పెనుగొండ సిహెచ్సిలో, పి.దుర్గయ్య (21), యు. కోటేశ్వరరావు (45)లకు ఆచంట సిహెచ్సీలలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడడం జరిగింది.తుఫాన్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయడం కారణంగా పశ్చిమగోదావరి జిల్లాలో 15మంది ప్రాణాలను కాపాడుకోగలిగామని ఆయా శాఖలకు, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతిఒక్కరిని ఆదుకుంటాం

భీమవరం,(ఆకాంక్ష న్యూస్) : మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతిఒక్కరిని ఆదుకుంటామని భీమవరం ఎమ్మెల్యే, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరంలోని ఎంఆర్ కె జెడ్పి హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు సందర్శించారు. సుమారు 100 మందికిపైగా ఉన్న బాధితులతో మాట్లాడి భరోసా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీవ్రతతో రైతులు ఎంతో నష్టపోయారని, పంటలు మునిగిపోయాయని, శివారు ప్రాంతాల్లో రోడ్లు కూడా పూర్తిగా పాడైపోయాయని అన్నారు. తుఫాన్ ప్రభావాన్ని పకడ్బందీ ప్రణాళికలతో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తి చేసిందని, అధికారులు, సిబ్బంది అందరినీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసిందన్నారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు నష్ట నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతోందని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందించిన ఎమ్మెల్యే అంజిబాబు తుఫాన్ ప్రభావంతో వీరవాసరం లోని ప్రభుత్వాసుపత్రి లోని గర్భిణులకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. కార్యక్రమంలో ఎంపిపి, ఎంటిసిలు, సర్పంచ్ లు, గ్రామస్థులు, కార్పొరేషన్ల నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోండి

## - భద్రాద్రి కొత్తగూడెం యువతకు జిల్లా కలెక్టర్ పిలుపు




(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబర్ 30 : ఫర్నిచర్ అసిస్టెంట్ మూడు నెలల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడెం జిల్లా యువతకు భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. నవంబర్ 6న కలెక్టరేట్‌లో డ్రాయింగ్‌పై టెస్ట్ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువత ఫర్నిచర్ ప్రొడక్షన్, ఇన్‌స్టలేషన్, మెషిన్ ఆపరేషన్ రంగాల్లో నైపుణ్యం సాధించి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు పొందగలరని ఆయన చెప్పారు. జిల్లాలో ఇప్పటికే మొదటి విడతలో 8 మంది గిరిజన యువత ఎన్.ఎస్.టీ.ఐ%-%ఎఫ్.ఎఫ్.ఎస్.సీ. హైదరాబాద్‌లో శిక్షణ పూర్తి చేశారని, వారు రూ.15,000 వేతనంతో అప్రెంటిస్‌గా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు ఈ కార్యక్రమం ద్వారా రెండవ విడతకు 20 మంది అభ్యర్థులు ఎంపిక చేయబడనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒక బ్యాచ్ తరువాత మరో బ్యాచ్‌కు శిక్షణ ఇవ్వనున్నట్లు కూడా తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 5 లోపు ఈ క్రింది గూగుల్ ఫారం ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డ్రాయింగ్‌పై టెస్ట్ నవంబర్ 6న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని, ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ నవంబర్ 15 నుండి ఎన్.ఎస్.టీ.ఐ%-%ఎఫ్.ఎఫ్.ఎస్.సీ. హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని తెలిపారు. అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణతతో 18-35 సంవత్సరాల లోపు వయసుతో పాటు డ్రాయింగ్ టెస్ట్ లో ఉత్తీర్ణత పొందాలని ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు తప్పనిసరని, ఆధార్, బ్యాంక్ అకౌంట్‌లు అభ్యర్థి మొబైల్ నంబర్‌తో లింక్ అయి ఉండాలని ఆయన వివరించారు. శిక్షణ పూర్తయిన తర్వాత నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు వేతనంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ వివరించారు. కాగా, రిజిస్ట్రేషన్ ఫీజు జిల్లా యంత్రాంగం తరపున అందించనుండగా, అభిమన్య ఇంటీరియో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెనేజింగ్ డైరక్టర్ దిలీప్ వర్మ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ) పథకం కింద అభ్యర్థుల కోసం హైదరాబాద్‌లో వసతి, భోజన సదుపాయం అందించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అభ్యర్థులు https://tinyurl.com/4zv2bn%67 ద్వార ధరఖాస్తు పూరించాలని అవసరమైన సమాచారం కొరకు 79958 06182, 77994 70817 నెంబర్లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# వర్షాల కారణంగా వ్యాధులు విజృంభించే అవకాశం

## - ఏజెన్సీలో వైద్య సేవలు అందించాలి - భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట



(ఆకాంక్ష న్యూస్)

బూర్గంపాడు/భద్రాచలం, అక్టోబర్ 30 : అకాల వర్షాలు కురుస్తున్నందున మారుమూల మండలాల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలలోని గిరిజన కుటుంబాలు ముఖ్యంగా గిరిజన, గర్భిణీ స్త్రీల ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట డాక్టర్లకు సూచించారు. గురువారం భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలంలోని పీహెచ్చసిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్యం తీరును, సిహెచ్సిలో నిర్వహిస్తున్న రికార్డులు, సిహెచ్సిలోని వార్డులు, రోగులకు అందుచున్న సౌకర్యాల గురించి రోగులను అడిగి తెలుసుకున్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సిహెచ్ సి పరిధిలోని గిరిజన గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ ఇతర వైరల్ ఫీవర్స్ విజృంభించే అవకాశం ఉన్నందన సిహెచ్సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వహించాలని, సిహెచ్సీలలో గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, డెలివరీ కోసం వచ్చే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని నార్మల్ డెలివరీ అయ్యే విధంగా చూడాలని, సిహెచ్ సికి వచ్చే రోగుల పట్ల మర్యాద పాటించి వారికి సరైన వైద్య చికిత్సలు అందించి తగినన్ని మందులు అందించాలన్నారు. సిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, ఇంటి ముందు ఇంటి వెనక నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించేలా ప్రజలకు తెలియజేయాలని, డ్రైనేజీలలో మురికి నీరు నిల్వ ఉండుట వలన దోమలు ప్రబలి మలేరియా, టైఫాయిడ్, డెంగు వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సిహెచ్సి లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకొని, మలేరియా డెంగ్యూ మరణాలు సంభవించకుండా చూడాలని అన్నారు. సిహెచ్సీ ఆవరణలో చెత్తాచెదారం ఉండకుండా చూడాలని టాయిలెట్ బాత్రూం లో ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా బ్లడ్ టెస్ట్ చేయించుకుని తనకు ఎటువంటి వ్యాధి సోకిందో దానికి సంబంధించిన రిపోర్టులు తనకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి పర్యవేక్షకుడు ముక్కంటి ఈశ్వరరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత, డాక్టర్ అమరేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించాలి

## - భద్రాచలం ఐటీడీఏ సంక్షేమ అధికారి అశోక్




(ఆకాంక్ష న్యూస్)

భద్రాచలం, అక్టోబర్ 30: గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలుకల్పించి వారి విద్యకు భంగం కలగకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వసతి గృహాల సంక్షేమ అధికారులపై ఉందని భద్రాచలం ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. గురువారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్సి సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల సంక్షేమ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం కల్పించవలసిన సౌకర్యాలు, వసతి గృహాలకు మరమ్మతులకు సంబంధించిన అంశాల గురించి వసతి గృహాల వారీగా సంక్షేమ అధికారులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం వసతి గృహాల మరమ్మత్తులకు, విద్యార్థిని విద్యార్థులకు డైట్ చార్జెస్ సంబంధించిన నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందుకు సంక్షేమ అధికారులు మీ వసతి గృహాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఈ పాస్‌పోర్ట్ స్కాలర్షిప్ నందు ఆన్లైన్ చేసుకునే విధంగా చూడాలని అలాగే డైట్ చార్జెస్ పెరిగినందున ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం తప్పనిసరిగా విద్యార్థినీ విద్యార్థులకు సమయానుకూలంగా ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, ఇల్లందు ఏటిడివోలు చంద్రమోహన్, భారతీదేవి, కార్యాలయం సిబ్బంది రామకృష్ణారెడ్డి, రంగయ్య, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో హాస్టల్, స్కూల్స్ విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి

## - భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్




(ఆకాంక్ష న్యూస్)

భద్రాచలం, అక్టోబర్ 30 : మొంథా తుఫాన్ ప్రభావం వలన రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున గిరిజన గ్రామాలలో చెరువులు, కుంటలు కాలువలు పొంగి గ్రామాలలో వరద నీరు రాక వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని అన్ని విధాలుగా ఆదుకోవడం భాధ్యత గా యంత్రాంగం పని చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్ ఆదేశించారు. వానలు, వరదలు వల్ల ఉత్పన్న మౌతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ, వరద తాకిడికి గురి అయ్యే పాఠశాలల పట్ల సంబంధిత హెచ్ఎం వార్డెన్ పిల్లలు బయటకు వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తుఫాన్ ప్రభావం వలన జిల్లాలోనీ మారుమూల గిరిజన గ్రామాలలో అత్యధికంగా వర్షాలు కురుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఇన్స్టిట్యూషన్లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పరిరక్షణ చాలా జాగ్రత్తగా చూడాలని, ప్రతి ఇన్స్టిట్యూషన్లలో పాడుబడ్డ భవనాలు ఉంటే పిల్లలు అక్కడికి వెళ్లకుండా చూడాలన్నారు. వర్షం కురిసే సమయంలో కరెంటు స్తంభాలు మరియు కరెంటు వైర్లకు దూరంగా ఉ ండేలా చూడాలని, పాఠశాల పరిసరాలు, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలని, రాత్రిపూట పిల్లలు బయటకు రాకుండా చూడాలని, పిల్లలకు వడ్డించే ఆహారము వేడిగా ఉన్నప్పుడే అందజేయాలని అన్నారు.. ముఖ్యంగా మారుమూల మండలాలలోని ఆదివాసి గ్రామాలలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, హెచ్ఎం,వార్డెన్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండి పిల్లల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని, తుఫాను ప్రభావం వలన ఏమైనా ఇన్స్టిట్యూషన్లు కూలిపోయే స్థితికి వస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలని పేర్కొన్నారు. పిల్లలకు కాచి చల్లార్చిన గోరువెచ్చని మంచినీరుని ప్రతిరోజు తాగేలా చూడాలని అన్నారు

# తుఫాను ప్రభావిత పంటలను పరిశీలించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్

## - పంట రక్షణ, సమీకృత వ్యవసాయం వైపు దృష్టి సారించాలని రైతులకు సూచనలు



(ఆకాంక్ష న్యూస్)

భద్రాచలం, అక్టోబర్ 30 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని తంగిళ్ళ తండా గ్రామంలో గురువారం తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి, పత్తి పంటలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యక్షంగా సందర్శించి నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు గాంధీకి చెందిన వరి పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని సమీక్షించారు. పొలంలో నీరు నిల్వ ఉ ండటం వల్ల పంట మరింత నష్టానికి గురయ్యే అవకాశం ఉన్నందున, వెంటనే నీటి నిల్వను తొలగించి, వరి కోతను త్వరితగతిన చేపట్టాలని రైతులకు సూచించారు. పంట నష్టాన్ని తగ్గించుకోవడమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి దెబ్బతినకుండా చూడటం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్, పత్తి సాగు చేస్తున్న రైతులు పత్తి అనంతరం మునగ సాగు వైపు దృష్టి సారించాలని సూచించారు. మునగ సాగు చేయడం ద్వారా ఇప్పటికే జిల్లాలో చాలామంది రైతులు అధిక లాభాలను ఆర్జిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు, ముఖ్యంగా బోరు సౌకర్యం ఉన్న వారు, సగం భూమిలో ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా దీర్ఘకాలికంగా అధిక లాభాలు పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సమీకృత వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏడిఏ లాల్ చంద్, వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ , సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26న ఖమ్మంలో సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు

## - ముత్యాల విశ్వనాథం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

(ఆకాంక్ష న్యూస్)

పాల్వంచ, అక్టోబర్ 30 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండు రంగాపురంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం లో గురువారం ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరిస్తూ ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై సిపిఐ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్నదన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అనీ, దేశవ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయనీ చెప్పారు. బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారనీ, కాన్పూర్, మిరట్, పెషవర్ తదితర కుట్ర కేసులను పెట్టి జైల్లో నిర్బంధించారనీ చెప్పారు.

# భద్రాచలం స్పెషల్ సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్

(ఆకాంక్ష న్యూస్)




భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబర్ 30 : భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ గురువారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగగా విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహను సందర్శించారు. శిశువు సంరక్షణ కేంద్రంను సజావుగ నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ జె.ఉపేందర్ పాల్గొన్నారు.

# వినియోగదారులకు స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించాలి

## - పాల్వంచలో జనని హెూమ్ ఫుడ్స్ ను ప్రారంభించిన కొత్వాల



(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, అక్టోబర్ 30 : వినియోగదారులకు స్వచ్ఛమైన నూనెలతో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనని హెూమ్ ఫుడ్స్ ను గురువారం కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆహార పదార్థాల తయారీలో వ్యాపారస్తులు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఆహార పదార్థాల తయారీలో కల్తీ లేని వంటనూనెలు నెయ్యిని వాడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, చింతలచెరువు రమేష్, తదితరులు పాల్గొన్నారు.




# నవంబర్ 1న కొత్తగూడెంలో ఫోరెన్సిక్ సాక్ష్యం పై అవగాహన సదస్సు

## - న్యాయవాదులకు మంచి అవకాశం

(ఆకాంక్ష న్యూస్)

కొత్తగూడెం, అక్టోబర్ 30:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల కోసం "ఫోరెన్సిక్" సాక్ష్యం పై అవగాహన కార్యక్రమం "ఒక జ్ఞాన సమీక్ష" శీర్షికతో అవగాహన సదస్సును నవంబర్ 1న శనివారం ఉదయం 10:30 గంటలకు కొత్తగూడెం అడ్వకేట్స్ లైబ్రరీ హాల్‌లో నిర్వహించనున్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐఎల్పిఏ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గురువారం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ.ఎల్. పీ.ఏ. జిల్లా కన్వీనర్ గోపికృష్ణ, మహిళా కన్వీనర్ సుంకర భానుప్రియ మాట్లాడుతూ, నేటి న్యాయవ్యవస్థలో ఫోరెన్సిక్, శాస్త్రీయ సాక్ష్యాలు అత్యంత కీలకమైనవని, న్యాయవాదులు ఈ రంగంలో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా న్యాయన్యాయం సాధనలో మరింత సమర్థవంతంగా వ్యవహరించగలరని, ఈ కార్యక్రమం ప్రతి న్యాయవాదికి ఒక కొత్త దిశ చూపుతుందని, అందువల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదులందరూ ఈ అవగాహన సదస్సులో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ అవగాహన సదస్సు డా.మోహన్ ఎర్రగోళ, ఫౌండర్, డైరెక్టర్ ప్రోబ్ ల్యాబ్ ఫోరెన్సిక్, హైదరాబాద్ ప్రధాన వనరుల నిపుణుడిగా పాల్గొని పాలీగ్రాఫిక్, ఫింగర్‌ప్రింట్ టెస్టులు, నార్కో విశ్లేషణ, లై డిటెక్షన్, సంతకం పరీక్ష, డిజిటల్ ఎవిడెన్స్, ఫోరెన్సిక్ ల్యాబ్ విధానాలు, శాస్త్రీయ విశ్లేషణ పద్ధతులు అనే అంశాలపై ప్రత్యక్ష ప్రదర్శనలతో అవగాహన కల్పిస్తారు. ఈ అవగాహన సదస్సుకు ప్రధాన అతిథిగా భద్రాద్రి జిల్లా న్యాయమూర్తి పి.వసంత్, విశిష్ట అతిథిగా అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత హాజరుకానున్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన నున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి జరుగుతున్న ప్రచార కార్యక్రమం లో భద్రాద్రి జిల్లా యూనిట్ సభ్యులు అడపాల మహాలక్ష్మి, యండి.సాధిక్ పాషా, ఎర్రపాటి కృష్ణ, యెర్రా కామేష్, అంబటి రమేష్, ఎన్. నరసింహ చారి, ఆడపాల పార్వతి, నీలవేణి, మారపాక రమేష్, దొడ్డా సామంత్, మేకల దేవేందర్, పాల రాజశేఖర్, పగిడిపల్లి శ్రీకాంత్ వడ్లకొండ హరిప్రసాద్, లక్ష్మీ సరిత, అంకుష్ పాష , ఇందిరా ప్రియదర్శిని, బేబీ షామిలి ధరావత్ రాధాకృష్ణ, ఎర్ర శ్రీను, పడిసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో ఏరియాలో ప్రాతినిధ్య సంఘంతో స్ట్రక్చర్ సమావేశం

## - కార్మికుల పలు సమస్యలపై చర్చలు, ఇరుపక్షాల మధ్య అవగాహన

(ఆకాంక్ష న్యూస్)

భూపాలపల్లి, అక్టోబర్ 30: సింగరేణి భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజ మాన్యం, ఏరియా ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీ ప్రతినిధులతో గురువారం స్ట్రక్చర్ సమావేశం జరిగింది. సమావేశానికి సంబందించిన వివరాలను ఐఎన్టీయూసీ ప్రతినిధులు వెల్లడించారు. గత స్ట్రక్చర్ సమావేశాలలో లేవనెత్తిన కార్పొరేట్ పరిధిలోని అంశాలపై వెంటనే ఉత్తర, ప్రత్యుత్తరాలు చేయాలని, స్థానిక సుభాష్ నగర్ లోని ఎండి క్వార్టర్లలోని అన్ని బ్లాక్ లకు ఉన్న గేట్లను మరమ్మత్తులు చేయించాలని, 8 ఇంక్లైన్ కాలనీలో ఉన్న 1000 క్వార్టర్ల వద్ద ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద శ్రీ రామ నవమి సందర్భంగా జరుగుతున్న సీతా రామ కళ్యాణానికి హాజరవుతున్న భక్తుల సౌకర్యార్థం పర్మనెంట్ షెడ్, విద్యుత్ సౌకర్యం, నీట సౌకర్యం కల్పించాలని, స్థానిక అంబేద్కర్ స్టేడియం నుండి కేటికె.6 గని వరకు స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, 1వ, 2వ సీం కార్మికుల సౌకర్యార్థం కేటికె.1వ గని ఉపరితలంలో ఆర్.ఓ.ఆర్. ప్లాంట్ ఏర్పాటు చేయాలని, 1000 క్వార్టర్స్ వద్ద సింగరేణి సూపర్ భాజార్ క్రింద ఉన్న హాల్ ను జిమ్ కొరకు కేటాయించాలని, 2025 సంవత్సరానికి సంబంధించి ఇప్పటికి మిగిలి ఉన్న టైమ్ రేటెడ్ ప్రమోషన్లను నిష్పక్షపాతంగా భర్తీ చేయాలని, అనారోగ్య కారణాల వల్ల అన్ ఫిట్ అయి, ఫిట్ కొరకు కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి పంపిస్తున్న కార్మికులకు వాహన సౌకర్యం కల్పించాలని, వివిధ క్రీడలలో కోల్ ఇండియా పరిధిలో బంగారు పథకాలు సాధించిన కార్మిక క్రీడాకారు లకుక్ అవకాశాన్ని బట్టి గనులపైన తేలికపాటి పనులు కేటాయించాలని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు యాజమాన్యాన్ని కోరడం జరిగింది. ప్రాతినిధ్య సంఘం లేవనెత్తిన పలు అంశాలపై సమావేశంలో పాల్గొన్న ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు తెలిపారు.

# ఆరోగ్యం



## పడుకున్న వెంటనే చెమటలు పుట్టేస్తున్నాయా? అస్సలు ఆలస్యం చేయకండి, మీకు ఆ రోగం ఉన్నట్లే!

వేసవి కాలం, సరైన వెంటిలేషన్ లేకపోవడం, శరీరంలోని అధిక వేడి వలన సాధారణంగానే పడుకోగానే చెమటలు పుడుతుంటాయి. ఇవన్నీ మనిషికి చెమట పుట్టడానికి సాధారణ సమస్యలు అని చెప్పుకోవచ్చు. అయితే, కొంతమందికి చల్లని వాతావరణంలోనూ నిద్రలో విపరీతంగా చెమటలు పట్టడం జరుగుతుంది. ఇలా జరగడం అనేది ఒక అతిపెద్ద సమస్య అని చెప్పుకోవచ్చు. చాలా మంది ఈ సమస్యను చిన్నదిగా భావిస్తుంటారు. కానీ, ఇది పలు వ్యాధుల సంకేతంగా ఉండవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలా జరిగితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహాలు, చికిత్సలు తీసుకోవడం అత్యంత ముఖ్యం. అయితే చల్లని వాతావరణంలోనూ ఎందుకు సాధారణంగా చెమట పుడుతుంది? ఇలా పుడితే ఏం చేయాలి? ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. చెమట పుట్టడానికి కారణం చల్లని వాతావరణంలోనూ చెమట పుట్టడానికి హైపర్ థైరాయిడిజం ఒక కారణం. హైపర్ థైరాయిడిజం అనేది థైరాయిడ్ గ్రంథి అతిగా పనిచేయడం వలన ఏర్పడుతుంది. ఈ గ్రంథి శరీరంలో జీవక్రియలు మరియు ఇతర శారీరక పనులను నిర్వహించేందుకు బాధ్యత వహిస్తుంది. అయితే, ఇది అధికంగా పనిచేసినప్పుడు, శరీరంలో వేడి పెరుగుతుంది. ఇది నిద్రలో చెమటలు పడడానికి ఒక ముఖ్య కారణం కావచ్చు. ఈ పరిస్థితి మరింత వృద్ధి చెందితే, ఇతర ఆరోగ్య సమస్యలు కూడా కలుగవచ్చు.ఆందోళన, ఒత్తిడి – మానసిక సమస్యలు మన జీవితంలో ఒత్తిడి, ఆందోళన అనేవి సాధారణంగా ఉంటాయి. అయితే ఈ హైపర్ థైరాయిడిజం ఉంటే కేవలం రోజువారీ పనుల ఒత్తిడి కాకుండా, ఆత్మస్థైర్యం, పటుత్వం లోపం వంటి సమస్యలు కూడా పెను సవాలుగా మారే అవకాశం ఉంటుంది. ఈ రకమైన మానసిక సమస్యలు కూడా నిద్రలో చెమటలు పడేందుకు కారణం అవుతాయి. మానసిక అవస్థలు, ఆందోళన లేదా ఒత్తిడి వలన శరీరంలో చెమటలు ఎక్కువగా వస్తాయి. మెనోపాజ్ మరియు మహిళల ఆరోగ్యం మహిళలు 40 ఏళ్ళ పైబడి వయస్సులో ఉన్నప్పుడు వారి యొక్క హార్మోన్ల మార్పుల కారణంగా, వారి శరీరంలో ఉష్ణోగ్రత మారవచ్చు. దీనివల్ల రాత్రిపూట చెమటలు పడడం సాధారణం. మెనోపాజ్ దగ్గరపడినప్పుడు, శరీరంలో కొన్ని ఆవల్టేస్ ఉంటాయి, అవి కూడా చెమటలు పెరిగేందుకు కారణం కావచ్చు. దీనిని ఎదుర్కోవడానికి, ఆ సమస్య నుంచి బయటపడడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ఆహారంలో కొన్ని మార్పులు అవసరం. ఇతర ఆరోగ్య సమస్యలు – , లుకేమియా సాధారణంగా ట్యూబర్‌కులాసిస్ , లుకేమియా వంటి వ్యాధులు శరీర ఉష్ణోగ్రతను పెంచి, రాత్రిపూట చెమటలు పడటానికి దారితీస్తాయి. ఈ వ్యాధుల కారణంగా శరీరం ఎక్కువగా ఇన్ఫెక్షన్లు ఎదుర్కొంటుంది, వాటి ప్రభావం కూడా చెమటలు పట్టడం మరియు ఇతర సమస్యలను ప్రేరేపిస్తుంది. మరిన్ని కారణాలు అధిక రక్తపోటు: అధిక రక్తపోటు, అలాగే కొన్ని మందులు (అంటే యాంటీడిప్రెసెంట్స్, యాంటీరెట్రోవైరల్స్) స్వేద గ్రంథులను ప్రభావితం చేసి చెమటలు పట్టే సమస్యకు దారితీస్తాయి. కెఫిన్, మసాలాల వాడకం: రోజువారీ ఆహారంలో ఎక్కువగా కెఫిన్ ఉన్న ఆహారాలు మరియు మసాలాలను తీసుకోవడం కూడా రాత్రిపూట చెమటలు పట్టే సమస్యను పెంచుతుంది. బరువు: బరువు పెరగడం లేదా అధిక బరువు ఉన్నవారు కూడా రాత్రిపూట చెమటలు పట్టే సమస్యను ఎదుర్కొంటారు. ఈ సమస్యను నివారించడానికి బరువును నియంత్రించడం అవసరం. నివారణ సూచనలు ఆహార నియమాలు: అధిక కెఫిన్, మసాలాలు, మరియు ఘాటైన ఆహార పదార్థాలను నియంత్రించండి. వీటిని తగ్గించడం వలన నిద్ర సమయంలో చెమటలు పట్టడం తగ్గుతుంది. బరువు నియంత్రణ: బరువును తగినంత స్థాయిలో ఉంచడం వలన శరీరంపై ఒత్తిడి తగ్గుతుంది, చెమటలు తగ్గుతాయి. వైద్య సాయం: హైపర్ థైరాయిడిజం, మానసిక ఆరోగ్యం, లేదా ఇతర తీవ్రమైన వ్యాధులకుగాను వైద్యుని సంప్రదించండి. ముందస్తు వైద్యం ఈ సమస్యను నివారించడంలో సహాయపడుతుంది. నిద్ర సమయంలో సౌకర్యం: చల్లని వాతావరణం, మంచినీటి చల్లదనం, మరియూ సరైన వెంటిలేషన్ ద్వారా నిద్రలో చెమటలు పడకుండా చూడవచ్చు. సరైన దృష్టితో, ఈ సమస్యను త్వరగా గుర్తించి, వైద్య సహాయం తీసుకోవడం మంచిది.

## క్యాబేజీ నిల్వ పచ్చడి..

తెలుగు వంటలు


**మీరెప్పుడైనా క్యాబేజీ నిల్వ పచ్చడి తినారా? ఒక్కసారి తింటే మళ్లీ మళ్లీ కావాలని అడగడం మాత్రం గ్యారెంటీ. ఇది రుచికరమైనదే కాదండోయ్..పోషకాలకు కూడా కలిగి ఉంటుంది. దీనిని తయారుచేసుకోవడం చాలా సులభం కూడా, ఇది చాలా కాలంపాటు నిల్వ ఉంటుంది. అన్నం, చపాతీ లేదా ఇతర ఆహారాలతో కలిపి తింటే అద్భుతంగా ఉంటుంది. క్యాబేజీలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి కాబట్టి ఈ పచ్చడి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. కాబేజీ నిల్వ పచ్చడి తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. క్యాబేజీ నిల్వ పచ్చడి తయారీకి కావలసిన పదార్థాలు క్యాబేజీ – 1 పెద్దది ఆవాలు – 2 టేబుల్ స్పూన్లు మెంతులు – 1 టీస్పూన్ జీలకర్ర – 1 టీస్పూన్ నూనె – 1/2 కప్పు ఉప్పు – 1/4 కప్పు పసుపు – 1 టీస్పూన్ కారం – 2-3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు – 10-12 ఇంగువ – 1/4 టీస్పూన్ నిమ్మరసం – 2-3 టేబుల్ స్పూన్లు కరివేపాకు – 2 రెమ్మలు**

**క్యాబేజీ నిల్వ పచ్చడి తయారీ విధానం –ముందుగా క్యాబేజీని శుభ్రంగా కడిగి ఆరబెట్టాలి. –కాండం తీసివేసి క్యాబేజీని సన్నని పొడవాటి ముక్కలుగా కట్ చేసుకోవాలి. మరీ పెద్దగా ఉండకూడదు. –కట్ చేసిన క్యాబేజీ ముక్కలను ఒక పెద్ద గిన్నెలో వేయాలి. ఇందులోనే ఉప్పు, పసుపు వేసి క్యాబేజీ ముక్కలకు బాగా పట్టేలా చేతులతో కలపాలి. –క్యాబేజీని మూతపెట్టి కనీసం 4-6 గంటలు లేదా రాత్రంతా నాననివ్వాలి. ఇలా చేయడం వల్ల క్యాబేజీలోని నీరు బయటకు వచ్చి ముక్కలు మెత్తబడతాయి, పచ్చడి ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది. –ఇప్పుడు ఓ బాండీలో ఆవాలు, మెంతులు, జీలకర్ర వేసి దోరగా వేయించుకోవాలి. ఇవి చిటపటలాడటం మొదలు పెట్టిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. –వేయించిన మసాలా దినుసులను పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత మిక్సీ జార్‌లో వేసి మెత్తని పొడిగా చేసుకోవాలి. –వెల్లుల్లి రెబ్బలను పొట్టు తీసి కొద్దిగా దంచాలి లేదా సన్నగా తరుగుకోవాలి. –నానిన క్యాబేజీని చేత్తో పిండి నీరంతా తీసి వేయాలి. తీసిన నీటిని పారవేయండి. నీరు తీసిన క్యాబేజీ ముక్కలను ఒక పొడి గిన్నెలో వేయాలి. ఇందులో ముందుగా తయారుచేసుకున్న ఆవాలు, మెంతులు, జీలకర్ర పొడి, కారం వేసి బాగా కలపాలి. కారం మీ రుచికి తగినంత వేసుకోవచ్చు. తరిగిన లేదా దంచిన వెల్లుల్లి రెబ్బలు, ఇంగువ కూడా వేసి కలపాలి.**



**–మీరు నిమ్మరసం వేయాలనుకుంటే ఈ సమయంలో వేసి కలపవచ్చు. నిమ్మరసం పచ్చడికి పులుపు రుచిని ఇవ్వడమే కాకుండా నిల్వ ఉండటానికి కూడా సహాయపడుతుంది. –ఇప్పుడు ఒక చిన్న బాండీలో ఆయిల్ వేడి చేయాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత స్టవ్ ఆఫ్ చేయాలి. నూనెను కొద్దిగా చల్లారనివ్వాలి. –నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు దానిని క్యాబేజీ మిశ్రమంలో పోసి బాగా కలపాలి. నూనె పచ్చడి అంతటా సమానంగా వ్యాపించేలా కలపాలి. –మీరు కరివేపాకు వేయాలనుకుంట, నూనె వేడి చేసేటప్పుడు వేసి చిటపటలాడనివ్వవచ్చు. –తయారైన క్యాబేజీ పచ్చడిని శుభ్రమైన, పొడి గాజు సీసా లేదా జాడీలో నింపాలి. సీసా పూర్తిగా పొడిగా ఉండాలి, లేకపోతే పచ్చడి పాడైపోయే అవకాశం ఉంది. –పచ్చడిని సీసాలో గట్టిగా నొక్కాలి, పైన కొద్దిగా నూనె ఉండేలా చూసుకోవాలి. నూనె పచ్చడిని గాలి తగలనివ్వకుండా కాపాడుతుంది. –సీసాకు మూత గట్టిగా బిగించి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఈ పచ్చడి సాధారణంగా 2-3 వారాల వరకు తాజాగా ఉంటుంది. ఫ్రిజ్ లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం ఉంటుంది.**

## పిచ్చెక్కించే పచ్చి మామిడికాయ పచ్చడి..



అవసరమైన పదార్థాలు: చిన్న మామిడికాయ ముక్కలు – 1 కప్పు పల్లీలు (వేరుశనగ గుండ్లు) – 2 టేబుల్ స్పూన్లు పచ్చిమిర్చి – 6-7 జీలకర్ర – 1/2 టీస్పూన్ వెల్లుల్లి రెబ్బలు – 6-7 ఉప్పు – రుచికి సరిపడా పచ్చికొబ్బరి ముక్కలు – 1/4 కప్పు కొత్తిమీర – ఒక చిన్న కట్ట తయారీ విధానం: ముందుగా పాన్ పెట్టి పల్లీలను వేయించి, వాటి పొట్టు తీసి పక్కన పెట్టండి. ఒక పచ్చి మామిడికాయను శుభ్రంగా కడిగి, చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని ఒక కప్పు పరిమాణంలో పక్కన ఉంచండి.

మిక్సీ జార్‌లో వేయించిన పల్లీలు, పచ్చిమిర్చి, జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, ఉప్పు వేసి బరకగా గ్రైండ్ చేయండి. తర్వాత, పచ్చికొబ్బరి ముక్కలు, కొత్తిమీర, కొద్దిగా నీళ్లు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. చివరగా, మామిడికాయ ముక్కలను జోడించి రుబ్బండి. ఇప్పుడు, చట్నీ ఒక మిక్సింగ్ బౌల్‌లో తీసుకుని తాలింపు తయారుచేసుకోండి. తాలింపు కోసం: నూనె – 3 టేబుల్ స్పూన్లు ఆవాలు – 1/2 టీ స్పూన్ మినపప్పు – 1 టీస్పూన్ పచ్చిశనగపప్పు – 1 టీస్పూన్ ఎండుమిర్చి – 2 జీలకర్ర – 1/2 టీ స్పూన్ ఇంగువ – 1/2 టీ స్పూన్ అల్లం తురుము – 1 టీ స్పూన్ కరివేపాకు – 2 రెబ్బలు పసుపు – 1/2 టీ స్పూన్ తాలింపు తయారీ విధానం: స్టౌ మీద పాన్ పెట్టి నూనె వేడి చేయండి. నూనె వేడి అయ్యాక, ఆవాలు, మినపప్పు, పచ్చిశనగపప్పు, ఎండుమిర్చి వేసి వేయించండి. వేయించిన తరువాత, జీలకర్ర, ఇంగువ, అల్లం తురుము, కరివేపాకు వేసి మరికాసేపు వేయించండి. చివరగా, పసుపు వేసి తాలింపును ఆఫ్ చేయండి. తాలింపును చట్నీలో వేసి, బాగా కలిపి టేస్ట్ గా చేసుకోండి. ఈ రుచికరమైన మామిడికాయ కొబ్బరి చట్నీ మీకు కొత్త రుచి అనుభవాన్ని ఇస్తుంది. ఈ చట్నీతో మీ అన్నం, చపాతీ, లేదా ఇతర వంటకాలు మరింత రుచిగా ఉంటాయి.

## గుంటూరు చికెన్ మసాలా



గుంటూరు చికెన్ మసాలా తయారీకి కావలసిన పదార్థాలు –ధనియాలు –జీలకర్ర –ఎండుమిర్చి –ఆవాలు –ఆయిల్ –వెల్లుల్లి –అల్లం –కొత్తిమీర –కరివేపాకు –చికెన్ –కారం –ఉప్పు –పసుపు –మిరియాలు –ఉల్లిపాయ –పచ్చిమిర్చి –టమాటో.

గుంటూరు చికెన్ మసాలా తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 2 స్పూన్ల ధనియాలు, 1 స్పూన్ మిరియాలు, 1 స్పూన్ జీలకర్ర, 6 ఎండుమిర్చి వేసి ఆయిల్ లేకుండానే వేయించాలి. –కొద్దిగా రంగు మారిన తర్వాత వాటిని ఓ ప్లేట్ లోకి తీసి పక్కన పెట్టుకొని చల్లారనివ్వాలి –చల్లారిన వాటిని మిక్సీలో వేసి మెత్తని పౌడర్ లా చేసి ఒకటిన్నర స్పూన్ మాత్రం మిక్సీ గిన్నెలో ఉంచి మిగిలినదంతా ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు మసాలాల మిశ్రమం ఉన్న మిక్సీ గిన్నెలో 4 పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు, కొద్దిగా అల్లం ముక్కలు వేసి కావాలనుకుంటనే కొంచెం నీళ్లు పోసి మెత్తని పేస్ట్ లా చేసుకొని దీనిని మరో ప్లేట్ లోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు అరకేజీ చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి ఓ బౌల్ లో వేసి అందులో పావు స్పూన్ పసుపు, 1 స్పూన్ ఉప్పు,తయారుచేసుకున్న మసాలా పేస్ట్, 1 స్పూన్ కారం వేసి మొత్తం ముక్కలకు పట్టేలా బాగా కలపి అరగంట పాటు పక్కన పెట్టుకోండి. –తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 3 స్పూన్ల ఆయిల్ వేడి చెయ్యాలి. ఆయిల్ వేడయ్యాక ఇందులో 1 స్పూన్ ఆవాలు, 1 స్పూన్ జీలకర్ర వేసి అవి వేగాక ఇందులోనే 2 తరగిన ఉల్లిపాయలు, 2 పచ్చిమిర్చి చీలికలు వేసి వేగించాలి. –ఉల్లిపాయలు బాగా వేగిన తర్వాత అందులో మసాలాలు పట్టించి బౌల్ లో ఉంచిన చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. –తర్వాత అందులోనే 2 తరిగిన టమాటో ముక్కలు వేసి కలపాలి. 5 నిమిషాల తర్వాత అందులో ముందుగా రెడీ చేసుకున్న పౌడర్ ని కొంచెం కొంచెంగా వేస్తూ కలుపుకోవాలి. –తర్వాత అందులో తాజా కరివేపాకు వేసి కలపండి. –టమాటోలు మెత్తబడిన తర్వాత అందులో అర కప్పు మంచినీళ్లు పోయండి. అందులో అర స్పూన్ ఉప్పు వేసి బాగా కలబెట్టి మూతపెట్టి 15 నిమిషాల పాటు మీడియం మంట మీద ఉడికించాలి. –తర్వాత మూత తీసి ముందుగా రెడీ చెసి పెట్టుకున్న మసాలా పౌడర్ కొంచెం, కొత్తిమీర తరుగు చల్లి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేసేయండి. అంతే గుంటూరు చికెన్ మసాలా రెడీ.

# సినిమా న్యూస్

# రష్మిక ప్లేస్ కోసం ఆ ఇద్దరి మధ్య ఫైట్..?







రష్మిక మందన్న ప్రస్తుతం టాలీవుడ్ లోనే కాదు పాన్ ఇండియా లెవెల్ లో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాను చాలా ప్రెస్టీజియస్ గా చేస్తుంది. ఓ పక్క కమర్షియల్ సినిమాలు చేస్తూనే థామా, ది గర్ల్ ఫ్రెండ్ లాంటి డిఫరెంట్ సినిమాలు కూడా చేస్తుంది రష్మిక. నేషనల్ వైడ్ గా టాప్ రేంజ్ లో దూసుకెళ్తున్న రష్మిక ప్లేస్ ని ఆక్యుపై చేయాలని మిగతా హీరోయిన్స్ తెగ ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో రష్మిక ప్లేస్ కి ఇద్దరి భామల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగనుంది. ఆ ఇద్దరిలో ఎవరు ఆ ప్లేస్ కు వస్తారన్నది చర్చ నడుస్తుంది. రష్మికలానే చలాకీగా ఉంటూ ఆడియన్స్ తో మంచి ఇంటరాక్షన్ కొనసాగిస్తుంది శ్రీలీల. పెళ్లిసందడితో ఎంట్రీ ఇచ్చి ధమాకాతో హిట్టు కొట్టి గుంటూరు కారం, భగవంత్ కేసరి అంటూ తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుంది అమ్మడు. శ్రీలీలకు ఉన్న ప్లస్ పాయింట్ డాన్స్ లు అదరగొట్టేస్తుంది. రష్మిక కూడా అదే రేంజ్ లో డాన్స్ చేస్తుంది. అంతేకాదు క్యూట్ లుక్స్ లో రష్మికకు ఏమాత్రం తీసిపోదు శ్రీలీల. ఐతే తను ఎంచుకున్న రోల్స్ తో ఇంకాస్త బలంగా ఇంపాక్ట్ చూపించాల్సి ఉంది శ్రీలీల. రష్మికకు మరో ఆప్షన్ గా మారాలని చూస్తుంది బాలీవుడ్ భామ భాగ్య శ్రీ బోర్స్. మిస్టర్ బచ్చన్ తో మొదలైన అమ్మడి టాలీవుడ్ ప్రయాణం ఒక్క హిట్టు లేకపోయినా కూడా అమ్మడి క్రేజ్ సూపర్ గా ఉంది. కింగ్ డం మీద చాలా హోప్స్ పెట్టుకున్న భాగ్య శ్రీ ఆ సినిమా తో ఫ్యాన్స్ ని డిజప్పాయింట్ చేసింది. ఐతే ఆంధ్రా కింగ్ తాలూకాతో తెలుగులో తొలి సక్సెస్ అందుకోవాలని చూస్తుంది. అదే జరిగితే మాత్రం భాగ్య శ్రీకి మంచి బజ్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.

# కృతి శెట్టి ఇంకా వెయిటింగ్ లోనే..?



ఉప్పెన భామ కృతి శెట్టి తొలి సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకుని ఆ తర్వాత ఏమాత్రం ఇంపాక్ట్ చూపించలేకపోయింది. ఉప్పెన ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు ఈ 3 సినిమాలు అమ్మడికి మంచి బజ్ తీసుకు రాగా ఇక ఆ తర్వాత చేసిన ప్రతి సినిమా గ్రాఫ్ పడిపోయేలా చేసింది కానీ అమ్మడికి ఏమాత్రం వర్క్ అవుట్ అవ్వలేదు. చివరగా మనమే అంటూ శర్వానంద్ తో ఒక అటెంప్ట్ చేసింది. అది కూడా ఆడియన్స్ ని ఏమాత్రం ఇంప్రెస్ చేయలేకపోయింది. బేబమ్మగా పాపులారిటీ తెచ్చుకున్నా కూడా కృతికి అసలు ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో ఎలాగు అవకాశాలు లేవని అమ్మడు తమిళ్ లో తన ప్రయత్నాలు మొదలు పెట్టింది. రవి మోహన్ తో జీనీ సినిమా ఏడాది క్రితమే చేసినా అది ఇంకా రిలీజ్ కాలేదు. డిసెంబర్ లో ఆ సినిమా రిలీజ్ ఉండొచ్చని తెలుస్తుంది. మరోపక్క యూత్ స్టార్ ప్రదీప్ రంగనాథన్ తో ఎల్.ఐ.కె అంటూ మరో సినిమా చేసింది కృతి శెట్టి. ఆ సినిమా అసలైతే ఈ దీవాళీకి రిలీజ్ అవ్వాల్సింది కానీ డ్యూడ్ రిలీజ్ ఉండటం వల్ల ప్రదీప్ ఎల్.ఐ.కె వాయిదా పడింది. ప్రదీప్ డ్యూడ్ కూడా సూపర్ హిట్ అయ్యింది కాబట్టి కృతి శెట్టి ఎల్.ఐ.కె మీద తన హోప్స్ అన్ని పెట్టుకుంది. అంతేకాదు ప్రదీప్ సినిమాలు తెలుగులో కూడా మంచి బజ్ ఏర్పరచుకుంటున్నాయి. అలా బేబమ్మ మళ్లీ టాలీవుడ్ లో తనపై డిస్కషన్ జరగాలని చూస్తుంది. ప్రస్తుతం టాలీవుడ్ లో తనకు సరైన ఛాన్స్ రాబట్టుకునే వరకు పట్టు వదలట్లేదు అమ్మడు. గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్.. ఈమధ్య సోషల్ మీడియా ఫోటో షూట్స్ లో కూడా తన స్కిన్ షోతో ఎట్రాక్ చేస్తుంది. ఫోటో షూట్స్ వల్ల ఛాన్స్ లు వస్తాయా అన్నది కన్ఫర్మ్ గా చెప్పడం కష్టం కానీ ఆడియన్స్ కి తన గ్లామర్ తో బుట్టలో పడేయాలనే ప్లాన్ మాత్రం చాలా మంది హీరోయిన్స్ కి బాగానే వర్క్ అవుట్ అయ్యింది. ఎల్.ఐ.కె, జీనీ రెండు సినిమాలు కూడా డిసెంబర్ లోనే రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నాయి. ఈ రెండు సినిమాలు సక్సెస్ ఐతే కోలీవుడ్ లో అయినా బిజీ అవ్వాలని చూస్తుంది కృతి శెట్టి.


# పాటతో రచ్చ... రకుల్ చివరి ప్రయత్నం ఏమయ్యేనో?



టాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఒక వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు కెరీర్ పరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తెలుగులో ఈమె హీరోయిన్‌గా నటించిన సినిమా వచ్చి చాలా కాలం అయింది. టాలీవుడ్‌లో ఆఫర్లు తగ్గిన సమయంలో బాలీవుడ్ నుంచి ఈ అమ్మడికి పిలుపు వచ్చింది. బాలీవుడ్‌లో ఒకే ఏడాది ఏకంగా నాలుగు అయిదు సినిమాలు చేసింది. కానీ హిందీలో ఈమె చేసిన ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా ఆడలేదు. పర్వాలేదు అనిపించుకున్న సినిమాల్లో ఈమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. మొత్తంగా రకుల్ ప్రీత్ సింగ్ బాలీవుడ్‌కి కూడా దూరం అయ్యే పరిస్థితి ఎదురైంది. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఈమె ఒకే ఒక్క సినిమా చేస్తూ, దానిపైనే ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. ఆ చివరి ప్రయత్నం ఎంత వరకు వర్కౌట్ అవుతుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రకుల్ ప్రీత్‌సింగ్ 2019లో నటించిన దే దే ప్యార్ దే సినిమా అప్పుడు కమర్షియల్‌గా పర్వాలేదు అనిపించింది. అంతే కాకుండా ఆ సినిమాలోని రకుల్ పాత్రకు పేరు వచ్చింది. అందుకే ఆ సినిమాకు సీక్వెల్‌ను రూపొందించేందుకు మేకర్స్ ముందుకు వచ్చారు. సీక్వెల్ అనగానే హీరో అజయ్ దేవగన్ అని అంతా అనుకున్నారు. అయితే హీరోయిన్‌గా రకుల్‌కి మళ్లీ ఛాన్స్ వచ్చేనా అనే అనుమానాలు కొందరు వ్యక్తం చేశారు. కానీ లక్కీగా ఈ అమ్మడికి ఛాన్స్ దక్కింది. దే దే ప్యార్ దే 2 సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయింది. సినిమాను వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. సినిమా ప్రమోషన్‌లో భాగంగా పాటలను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మొదలు పెట్టారు. తాజాగా జూమ్ షరాబి అనే పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం ద్వారా అందరి దృష్టిని చిత్ర యూనిట్ సభ్యులు ఆకర్షించారు. జూమ్ షరాబి పాటలో రకుల్ ప్రీత్ సింగ్ స్క్రీన్ ప్రజెన్స్ గురించి ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

ఆమె అందాల ఆరబోతతో చూపు తిప్పనివ్వలేదు అంటూ పాటను చూసిన వారు అంటున్నారు. రకుల్ అందాలను చూడ్డానికి అన్నట్లుగా యూట్యూబ్‌లో ఈపాటను రిపీట్ గా చూస్తున్న వారు చాలా మంది ఉన్నారు. దే దే ప్యార్ దే 2 సినిమాకు ఇప్పటి వరకు పెద్దగా బజ్ క్రియేట్ కాలేదు అనుకుంటున్న వారికి సమాధానం అన్నట్లుగా ఈ పాట నిలిచింది. ఈ ఒక్క పాటతో సినిమాపై బజ్ క్రియేట్ అయింది. ఈ పాటలో రకుల్ ప్రీత్ సింగ్ చేసిన రచ్చతో మొత్తం సీన్ మారింది. రకుల్ చివరి ప్రయత్నం అన్నట్లుగా రాబోతున్న ఈ సినిమా ఫలితాన్ని ఈ పాట ప్రభావితం చేస్తుంది అనే విశ్వాసంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాకు అన్షుల్ శర్మ దర్శకత్వం వహిస్తూ ఉండగా, భూషన్ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మించారు.

# గ్లామర్ తో కట్టిపడేస్తున్న రకుల్..



రకుల్ ప్రీత్ సింగ్ తాజా ఇన్స్టాగ్రామ్ ఫోటోలతో అభిమానులను ఆకర్షించింది.. కుర్రకారు మతి పోగొట్టే స్టన్నింగ్ ఫోజులతో ఉన్న తాజా ఫోటోలు నెట్టింట షేర్ చేసింది. అజయ్ దేవగన్ తో కలిసి రకుల్ ప్రీత్ సింగ్ దేదే ప్యార్ దే -2 మూవీ కోసం రెడీ అవుతోంది..ఈ మధ్యనే ఈ మూవీ "జూమ్ షరాబీ"అనే పాటను మూవీ మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంది.అయితే తాజాగా ఈ పాటను మరోసారి గుర్తు చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్ తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని అద్భుతమైన ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలలో తన స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ హాట్ ఫోటోలతో పాటు రకుల్ ప్రీత్ సింగ్ " ఆయేషా పూచ్ రహి హై జూమ్ షరాబీ కైసా లగా?. ఛ%సవసవజూఝతీసవ%2 అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ షేర్ చేసిన ఫోటోలతో పాటు ఆమె పెట్టిన యాష్ ట్యాగ్ కూడా నెట్టింట్లో ట్రెండింగ్ లో ఉంది.రకుల్ ప్రీత్ సింగ్ ఈ పోస్ట్ పెట్టిన కొద్ది క్షణాలకే చాలా మంది ఆమె అభిమానులు హార్ట్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఓ నెటిజన్ ఏకంగా రకుల్ ప్రీత్ సింగ్ ఫోటోలకు నా హృదయ రాణి అని కామెంట్ పెట్టారు. ఆ ఫోటోల్లో రకుల్ ప్రీత్ సింగ్ ఉదయాన్నే బెడ్ మీద నుంచి లేచి ఎలా అయితే ఒళ్ళు విరుస్తారో అలాంటి హాట్ ఫోజులు పెట్టింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ ఫొటోస్ నెట్టింట వైరల్ గా మారడంతో పాటు ఆమె పెట్టిన పోస్ట్ కు సంబంధించిన పాట కూడా ఇంటర్నెట్ లో ట్రెండింగ్ లో ఉంది.. ఇక రకుల్ ప్రీత్ సింగ్ సినీ పర్సనల్ కెరీర్ విషయాలకు వస్తే.. ఈ ముద్దుగుమ్మ తెలుగులో కెరటం అనే మూవీ తో వచ్చినప్పటికీ ఈ సినిమా అంత పేరు తెచ్చిపెట్టలేదు. కానీ ఆ తర్వాత సందీప్ కిషన్ తో చేసిన వెంకటాద్రి ఎక్స్ప్రెస్ మూవీ హిట్ కొట్టడంతో రకుల్ కి టాలీవుడ్ లో మంచి ఆఫర్స్ వచ్చాయి.అలా ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్, నాగార్జున, నాగ చైతన్య, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో నటించింది.ఈ హీరోయిన్ దక్షిణాదిలో చివరిగా గత ఏడాది భారతీయుడు -2తోపాటు తమిళంలో అయలాన్ అనేమూవీలో కనిపించింది.కానీ ఈసినిమాలు ఏవి రకుల్ కెరీర్ ని సౌత్ లో నిలబెట్టలేకపోయాయి.ఆతర్వాత పూర్తిగాబాలీవుడ్ కే పరిమిత మైంది. దేదే ప్యార్ దే మూవీకి సీక్వెల్ గా వచ్చిన దే దే ప్యార్ దే -2 మూవీ నవంబర్ 14న విడుదల కాబోతోంది.అజయ్ దేవగన్, ఆర్. మాధవన్,రకుల్ ప్రీత్ సింగ్ లు ఈ మూవీలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com